MAHILA SADHIKARATHA

# మహిళా సాధికారత

స్వయంసహాయ ఉద్యమ సమాచార తెలుగు మాస పత్రిక

mas

సంపుటి : 21 సంచిక: 5 రంగారెడ్డి జనవరి 2023 పేజీలు : 36 వెల : రూ. 10/-

## స్వయం సహాయ సమాఖ్యల జాతీయ పురస్కార మహోత్సవం!



బ్యాంకులతో అనుసంధానమై మూడు దశాబ్దాలు నిండిన సందర్భంగా జాతీయ, ప్రాంతీయ స్థాయిలలో ఉత్తమ స్వయంసహాయ సమాఖ్యలకు ఏపిమాస్ ఆధ్వర్యంలో బహుమతి ప్రదానం ... ఈ సందర్భంగా హైదరాబాదులో నిర్వహించిన సమ్మేళనంలో తెలంగాణా పంచాయతిరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ ఎర్రబెల్లి దయాకరరావు, యితర ప్రముఖులతో బహుమతి గ్రహీతలు

## 2023 నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు!







ఏపిమాస్ ఛైర్మన్ శ్రీ కె. మాధవరావు కు సన్మానం





మంత్రి శ్రీ దయాకరరావుకు సన్మానం... ప్రసంగం

PRAGATI OFFSET ప్రగతి ఆఫ్‌సెట్

NABARD నాబార్డ్ సౌజన్యంతో ....

# జాతీయ పురస్కార ప్రదానాలు



















# మహిళా సాధికారత

సంపుటి 21 సంచిక 5



సంపాదకీయం

## చైతన్య వసంతం !

ఒక్కొక్కసారి కాలం మందకొడిగా సాగినట్టనిపిస్తుంది, ఇంకొకసారి శరవేగంగా పరుగులుపెట్టినట్టుంటుంది. కాలగమనవేగంలో హెచ్చుతగ్గులు లేకపోయినా, మన మానసిక స్థితి, చుట్టూ వాతావరణం ఆలాంటి భ్రమకు లోనయ్యేలా చేస్తుంది. ఏపిమాస్‌కు సంబంధించినంతవరకు 2022 సంవత్సరం , అరే ... అప్పుడే వెళ్ళిపోయిందా ...అన్నట్టు వుంది ! అంత నిత్య చైతన్యంగా,, సరికొత్త కార్యక్రమాలతో ఉత్సాహంగా, ఉద్వేగంగా సాగింది. ఏపిమాస్ ఈ ఏడాది ఇంత చక్కటి అనుభూతిని మిగుల్చుకోవడానికి తోడ్పడిన వివిధ భాగస్వామ్య , దాతృత్వ సంస్థలకు, ప్రభుత్వాలకు, క్షేత్రస్థాయి లబ్ధిదారులకు, సిబ్బందికి, శ్రేయోభిలాషులకు, యితర అనేక విధాలుగా సహకరించినవారందరికి మన:పూర్వక ధన్యవాదాలు, నూతన ఆంగ్ల సంవత్సరారంభ శుభాకాంక్షలు ! ఎస్ హెచ్ జి సమాఖ్యలు 2030 సంవత్సరానికి ఏ విజయ శిఖరాలను చేరుకోవాలో నిర్దేశించే విజన్–2030 గురించి దేశవ్యాప్తంగా అవగాహన కల్పించాలని సంకల్పించిన కృషిలో భాగంగా, 2021 డిసెంబర్ 27న కర్ణాటక రాష్ట్ర రాజధాని బెంగుళూరులో రాష్ట్రస్థాయి కార్యశాలను ఏపిమాస్ నిర్వహించడం పూర్వరంగంగా 2022 వ సంవత్సరం ప్రేరణాత్మకంగా, ఉత్సాహంగా మొదలైంది. ఆ ఉత్సాహాన్ని కొనసాగిస్తూ, తెలంగాణా రాష్ట్రంలో ఎఫ్ పి ఓల ప్రస్థానంలో ఒక కీలకమైన మలుపునకు శ్రీకారం చుడుతూ, 2022 మార్చి 26వ తేదీన ఎఫ్ పి ఓలకు చెందిన వివిధ భాగస్వాముల రాష్ట్రస్థాయి సమావేశం ఏపిమాస్ చొరవతో, ఏపిమాస్ నిర్వహణలో హైదరాబాద్‌లో జరిగింది. అనంతరం 2022 ఏప్రిల్ 21 వ తేదీన ఢిల్లీలో ఎఫ్ పి ఓ ల కు సంబంధించిన 'క్లస్టర్ ఆధారిత వ్యాపార సంస్థల' (సి బి బి ఓల) జాతీయ సదస్సు కేంద్రప్రభుత్వ ఆధ్వర్యంలో జరగగా, ఏపిమాస్‌కు ఆ సదస్సులో పాల్గొనే ఆహ్వానం లభించడమే కాక, ప్రజెంటేషన్స్ చేసే అవకాశం దేశం మొత్తంమీద కేవలం మూడు సి బి బి ఓలకే లభించగా ఏపిమాస్ అందులో ఒకటి కావడం విశేషం. మన తెలుగు రాష్ట్రాలలోని ఎస్ హెచ్ జి సంస్థల తీరుతెన్నులపై ఉగాండా ప్రభుత్వం తమ అవగాహనకోసం 2022 జూన్‌లో ఒక సర్వే నిర్వహిస్తూ, ఏపిమాస్ సహకారాన్ని కోరి, ఏపిమాస్ తోడ్పాటుతో యిక్కడ ఆ సర్వే నిర్వహించడం, మరో విశేషం. 2022 జులై 1వ తేదీ ఏపిమాస్ వ్యవస్థాపక పర్వదినం. ఐతే 2022 జులై 1వ తేదీ మరో ప్రత్యేకతను సంతరించుకున్నది. ఆ రోజుకు ఏపిమాస్ ఆధ్వర్యంలో నిరాఘాటంగా ప్రచురితమవుతున్న విశిష్ట తెలుగు మాసపత్రిక 'మహిళా సాధికారత' 20 ఏళ్ళు పూర్తిచేసుకున్నది. ఈ పత్రిక ద్విదశాబ్ది ఉత్సవాలను ఏపిమాస్ ఘనంగా నిర్వహించింది. సహకార రంగంలో సంస్కరణల పేరుతో కేంద్రప్రభుత్వం దేశంలోని సహకార, స్వచ్ఛంద సంస్థలను వివిధ రకాలుగా కట్టడి చేయడానికి సాగిస్తున్న ప్రయత్నాలను ఏపిమాస్ సంఘటితంగా ఎప్పటికప్పుడు ప్రతిఘటిస్తూ వస్తున్నది. అందులో భాగంగా, 'సహకార సంస్థల స్వయం ప్రతిపత్తి, స్వాతంత్ర్యం'పై దక్షిణాది రాష్ట్రాల ప్రతినిధుల చర్చాగోష్ఠిని 2022 ఆగస్ట్ 26 వ తేదీన ఏపిమాస్ హైదరాబాదులో నిర్వహించింది. 2022 వ సంవత్సరం చివరలో,డిసెంబర్ 16,17 తేదీలలో హైదరాబాదులో 'బ్యాంకులతో ఎస్ హెచ్ జి సమాఖ్యల అనుసంధానం... మూడు దశాబ్దాల ప్రస్థానం' పై ఏపిమాస్ భారీయెత్తున నిర్వహించిన జాతీయ సమ్మేళనం నూతన సంవత్సరం 2023కు తగిన స్ఫూర్తిని, ప్రేరణను యిచ్చేలా సాగింది. దీనితోపాటు దేశ వ్యాప్తంగా ఉత్తమ స్వయంసహాయ సమాఖ్యలను ఎంపికచేసి అవార్డులు యివ్వడం మరో విశేషం. క్రిందటి ఏడాది ప్రారంభించిన ఈ ప్రోత్సాహక పురస్కార బహూకరణ కార్యక్రమాన్ని ఏపిమాస్ ఈ ఏడాదికూడా కొనసాగించింది. ఇంత నిత్యనూతనంగా, ప్రభావోత్పాదకంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఏపిమాస్‌కు 2022 డిసెంబర్‌లో ప్రతిష్ఠాత్మక సాధన్ సంస్థ 'వాష్' పురస్కారం లభించింది. ఇంతేకాకుండా కేంద్రప్రభుత్వం మరిన్ని ఎఫ్ పి ఓల నిర్వహణను ఏపిమాస్‌కు కేటాయించడం మరో విశేషం! వీటితోపాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన 'ఇంటిగ్రేటెడ్ టమాట వాల్యూచైన్ డెవలప్‌మెంట్' ప్రాజెక్ట్ నిర్వహణలో ఏపిఎఫ్‌పిఎస్, లీఫ్ సంస్థలకు ఏపిమాస్ భాగస్వామి కావడం మరో చెప్పుకోదగిన విశేషం. ఏపిమాస్ వ్యవస్థాపనలో ఎంతో తోడ్పాటునందించిన కీర్తిశేషులు శ్రీ స్మరజిత్ రే భార్య, కొంతకాలం ఏపిమాస్ వైస్ ఛైర్మన్‌గా పనిచేసిన శ్రీమతి నందితారే ' రేస్ ఆఫ్ హొూప్' పేరుతో ఏపిమాస్ కు 50 లక్షల రూపాయల విరాళాన్ని ప్రకటించడం ఈ ఏడాదిలో గుర్తుంచుకోదగిన మరో విశేషం. ఈ ఆదరణకు, పురస్కారాలకు, సహకారానికి వినమ్రంగా కృతజ్ఞతలు తెలుపుకుంటూ, 2023లో మరిన్ని విశిష్ట, ప్రభావోత్పాదక సేవలకు ఏపిమాస్ సన్నద్ధమవుతున్నది. మీ అందరి ఆశీస్సులను, తోడ్పాటును కోరుకుంటున్నది.

టి. చంద్రశేఖర రెడ్డి

Edited, Printed, Published and owned by **T.Chandra Sekhar Reddy;** Printed at Kala Jyothi Process Pvt.Limited, S No:185, Kondapur, Hyderabad-500133, Ranga Reddi District, Telangana;Published at Mahila Abhivruddhi Society, Andhra Pradesh (APMAS), Plot No.11&12,HUDAColony, Tanesha Nagar, Near DreamVally,Manikonda,Rangareddi District,Hyderabad-500089. **Editor:**T.**Chandra Sekhar Reddy**

ప్రపంచాన్ని మార్చాలనుకోవడం కాదు, ముందుగా నీవు మారు; ఆ అవగాహనే వివేకం

# మహిళా సాధికారత

ఎడిటర్ : **టి.చంద్రశేఖర రెడ్డి** అసోసియేట్ ఎడిటర్ : **జె.వి. కృష్ణమూర్తి**

ఎడిటోరియల్ కమిటి : ఏ. కళామణి, ఎస్. రామలక్ష్మి, ఎన్.వినాయకరెడ్డి, బి.వెంకటేశ్వర్లు

కంపోజింగ్, డిజైనింగ్ : ఎన్. రమాదేవి కన్సల్టెంట్ : కె.రఘురామరాజు


## లోపలి పేజీలలో ....


- ➪ ఎస్ హెచ్ జి ల కొలువుకూటంగా హైదరాబాదు ...05
- ➪ జర్మనీలో భారత బృందం అధ్యయన పర్యటన ...07
- ➪ భాగస్వామ్యంతోనే ఎఫ్‌పిఓలకు ఉజ్వల భవిష్యత్తు ...10
- ➪ ఎఫ్.పి.ఓలకు స్వయంనియంత్రణపై శిక్షణ ...13
- ➪ కూలీల స్థాయినుంచి జాతీయ ఉత్తమ స్థాయికి ! ...15
- ➪ వృద్ధులకూ స్వయం సహాయ సంఘాలు ...16
- ➪ ఎఫ్ పి ఓలకు కేంద్రంనుంచి రూ.15 లక్షలు ...17
- ➪ 2023 క్యాలెండర్ ...18
- ➪ తక్కువ ఖర్చుతో బయో డైనమిక్ కంపోస్ట్ ! ...20
- ➪ క్యాన్సర్‌ను జయించి.. వ్యాపారంలో రాణిస్తూ..! ...22
- ➪ కొత్త ఏడాది ఈ పది సూత్రాలను పాటిద్దాం! ...24
- ➪ ఇంద్రవెల్లి రైతులను ఆదర్శంగా తీసుకుంటాం ...26
- ➪ ఆదాయం,భద్రతతో కూడిన పథకం పిపిఎఫ్ ...27
- ➪ సేంద్రియ వ్యవసాయంతో లాభాలు ! ...28
- ➪ భేషైన ఆరోగ్యానికి నల్లబియ్యం భోజనం ! ...29
- ➪ పెళ్లికాక, యువకుల నిరసన ప్రదర్శన! ...30
- ➪ ఆదరణ ప్రకృతి వ్యవసాయ క్షేత్రం సందర్శన ...31
- ➪ శక్తిమంతమైన మహిళ నిర్మలా సీతారామన్ ! ...32
- ➪ ప్రభుత్వాలు ఊతమిస్తేనే కోళ్ళ పరిశ్రమ కళకళ ...33
- ➪ రోగనిరోధకశక్తికి దివ్యౌషధం తేనె,నిమ్మరసం ! ...34


## 'మహిళాభివృద్ధి సొసైటీ' (మాస్)

'**మ**హిళా సాధికారత' పత్రిక మాతృసంస్థ మహిళాభివృద్ధి సొసైటీ. దీనిని ఏపిమాస్ అని, మాస్ అని కూడా సంక్షిప్తంగా పిలుస్తారు. 2001జూన్ 14 వ తేదీన పబ్లిక్ సొసైటీగా మహిళాభివృద్ధి సొసైటీ హైదరాబాద్ ప్రధాన కార్యాలయంగా ఏర్పాటైంది. తెలుగు రాష్ట్రాలలో, మన దేశంలోని ఇతర అనేక రాష్ట్రాలలో స్వయంసహాయ సంస్థల సుస్థిరాభివృద్ధికి విశేష సేవలను అందించిన ఈ సంస్థ ప్రస్తుతం రైతుల అభ్యున్నతికి, పర్యావరణ పరిరక్షణకు, ఆదర్శ గ్రామాల నిర్మాణానికి, స్వయంసహాయ సంస్థల స్వయం నియంత్రణకు గణనీయమైన కృషి చేస్తున్నది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ప్రధాన కార్యదర్శిగా పనిచేసి పదవీ విరమణ చేసిన శ్రీ కె. మాధవరావు ఛైర్మన్‌గా వివిధ రంగాలలో విశేషానుభవం గడించిన ప్రముఖులు ఈ సంస్థ పాలకవర్గంలో వున్నారు. సంస్థ వ్యవస్థాపక సి ఇ ఓ శ్రీ సి ఎస్ రెడ్డి ఎండి గా, సిఇఓ గా వున్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, బీహార్‌లలో కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఈ సంస్థకు ప్రధాన కార్యాలయంతోపాటు, ఒక ప్రాంతీయ కార్యాలయం, 21 క్షేత్ర కార్యాలయాలు వున్నాయి. దాదాపు 250 మందికి పైగా సిబ్బంది వున్నారు. ప్రజలకు అవగాహన కలిగించడం కోసం మహిళా సాధికారత పత్రికతోపాటు వివిధ వైజ్ఞానిక పుస్తకాలను, ఈ సంస్థ ప్రచురిస్తుంటుంది.


| ప్రోత్సాహక చందా | | |
|---|---|---|
| ఏడాదికి | : | రూ. 110 |
| రెండేళ్లకు | : | రూ. 200 |
| మూడేళ్లకు | : | రూ. 280 |

| ప్రకటన ఛార్జీలు | |
|---|---|
| మల్టీకలర్ ఫస్ట్ పేజి (సగం)/బ్యాక్ పేజి(పూర్తి) | : రూ. 25,000 |
| మల్టీకలర్ ఇన్‌సైడ్ కవర్ పేజి (పూర్తి) | : రూ. 15,000 |
| బ్లాక్ అండ్ వైట్ లోపలి పేజి (పూర్తి) | : రూ. 10,000 |

**చందాలు లేదా ప్రకటనలకోసం పంపే డిడిలను 'ఏపిమాస్ -హైదరాబాద్' పేరుమీద పంపాలి**

మహిళా సాధికారత, ఏపిమాస్ కార్యాలయం, ప్లాట్ నెం.11-12, హుడా కాలని, తానీషా నగర్, డ్రీమ్‌వ్యాలీ దగ్గర, మణికొండ, రంగారెడ్డి జిల్లా, హైదరాబాదు-500089. ఫోన్ : 08413-403118
Web: www.apmas.org, E Mail: info@apmas.org


చేదును రుచి చూసిన తర్వాత తీపిని మరింత ఆనందిస్తాం ; కష్టాలను అనుభవిస్తే కాని సుఖాల విలువ తెలియదు

### ఏపిమాస్ నిర్వహణలో ఎస్ హెచ్ జిలు-బ్యాంకుల అనుసంధాన త్రదశాబ్ది ఉత్సవాలు

# ఎస్ హెచ్ జి ల కొలువు కూటంగా హైదరాబాదు !

స్వయం సహాయం, స్వావలంబన, సంఘటిత శక్తి ... ఈ మూడు మామూలు మాటలు మహా మంత్రాలుగా మారి పేదరిక నిర్మూలన, మహిళా సాధికారత ప్రధాన ఆశయాలుగా విశ్వ సమాజంలో ఒక నిశ్శబ్ద విప్లవానికి,మహిళా మహోద్యమానికి ఊపిరులూదుతూ క్రిందటి శతాబ్దాన్ని ఉర్రూతలూగించాయి. వ్యక్తుల సమూహాలు సంఘాలుగా, ఆ సంఘాలు సమీకృతమై సమాఖ్యలుగా ఏర్పడి స్వయంసహాయాన్ని అందలమెక్కించాయి. ప్రపంచ చరిత్రలో ఒక వినూత్న, విశిష్ట ఘట్టాన్ని ఆవిష్కరించాయి. అవే స్వయంసహాయ సంఘాలు (ఎస్ హెచ్ జిలు), స్వయంసహాయ సమాఖ్యలు (ఎస్ హెచ్ జి ఫెడరేషన్లు).

ఎస్ హెచ్ జిల ఏర్పాటులో, సుస్థిరాభివృద్ధి దిశగా అవి అడుగులు వేయడంలో మనదేశంలో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానిది (నేటి ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలు) అగ్రపీఠం! ఆ ప్రస్థానంలో నాటినుంచి నేటివరకు ఎస్ హెచ్ జి లతో మమేకమై , చేదోడువాదోడుగా నిలుస్తూ, ఎప్పటికప్పుడు వాటిని మరింతగా బలోపేతం చేయడానికి కృషిచేస్తున్న చరిత్ర ఏపిమాస్‌ది. ఈ ఎస్ హెచ్ జిలు , వాటి సమాఖ్యలు సాగిస్తున్న మహోద్యమాన్ని, సాధిస్తున్న విజయాలనుచూసి ప్రభుత్వాలు, బ్యాంకులు, స్వచ్ఛంద సంస్థలు వాటికి అనేక రకాలుగా తోడ్పాటు అందించడానికి ముందుకు వచ్చాయి.ఆ సహాయసహకారాలలో బ్యాంకులతో ఎస్ హెచ్ జి సమాఖ్యల అనుసంధానం ఒక గొప్ప మేలుమలుపు! తమ పొదుపు మొత్తాలకు అదనంగా బ్యాంకు రుణాలు పొందుతూ, జీవనోపాధులను పెంపొందించుకుంటూ, పేదరికంనుంచి బయటపడడానికి మరింత గట్టి కృషిచేయడానికి ఈ అనుసంధానం ఎస్ హెచ్ జి లకు కొండంత అండగా నిలిచింది. ఆ సువర్ణాధ్యాయం మొదలై 2022 కు మూడు దశాబ్దాలు!




**స్వయంసహాయ సంఘాల అభివృద్ధిలో తెలంగాణా రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో వుండడం ఎంతైనా గర్వకారణమైన విషయం..**
**- శ్రీ ఎర్రబెల్లి దయాకర రావు, తెలంగాణా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి**

ఉభయ తెలుగు రాష్ట్రాలలోనే కాకుండా జాతీయంగా, అంతర్జాతీయంగా కూడా స్వయంసహాయ ఉద్యమ కీలక భాగస్వామిగా వున్న ఏపిమాస్ ఈ 30 ఏళ్ళ ముచ్చటను ఉద్యమ భాగస్వాములందరికి ఒక మధుర స్మృతిలా, తీయని

**మానవ సంబంధాలను డబ్బుతో కొలవలేం ; ఆత్మీయమైన అనుబంధం ఎంత డబ్బుకు దొరుకుతుంది?**

అనుభూతిలా నిలిచిపోయేలా వేడుకగా జరపాలని సంకల్పించింది.ఆ సంకల్పానికి కార్యరూపం యిస్తూ, 2022 డిసెంబర్ 16,17 తేదీలలో హైదరాబాదులో దేశం నలుమూలలనుంచి తరలివచ్చిన స్వయంసహాయ సమాఖ్యల నాయక మహిళలు,అభివృద్ధిరంగ నిపుణులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, బ్యాంకర్లు, యితర ప్రముఖుల సమక్షంలో ఎంతో ఆనందోత్సాహాలతో ఎస్ హెచ్ జిలు–బ్యాంకుల అనుసంధాన త్రిదశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించింది. ఏపిమాస్‌తోపాటు, ఎనేబుల్, నాబార్డ్, తెలంగాణా పంచాయతి, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ ఎర్రబెల్లి దయాకర రావు స్వయంగా పాల్గొని, అభినందనలు అందించడం ఈ ఉత్సవాలకు మరింత వన్నె తెచ్చింది. ఈ సందర్భంగానే, జాతీయ, ప్రాంతీయ స్థాయిలలో ఉత్తమ నిర్వహణ కలిగిన స్వయంసహాయ సమాఖ్యలను ఎంపికచేసి, అవార్డులను బహూకరించడం మరో విశేషం! ఈ అవార్డుల బహూకరణకు యిది రెండవ సంవత్సరం.

**2 రోజులు, 11 సమావేశాలు ...**

డిసెంబర్ 16,17 తేదీలలో రెండురోజులపాటు జరిగిన ఈ జాతీయ మహాసమ్మేళనంలో మనదేశం నలుమూలలనుంచి ప్రతినిధులు పాల్గొన్నారు. అవార్డులు పొందిన ఎస్ హెచ్ జి సమాఖ్యలే 10 రాష్ట్రాలనుంచి వున్నాయి. ఇతర ప్రముఖులు, నిపుణులు యింకా పలు రాష్ట్రాలనుంచి పాల్గొన్నారు. మొత్తంమీద ఈ రెండురోజుల కార్యక్రమం ఒక వేదికమీద మిని ఇండియా కొలువుతీరినట్టు శోభించింది. మొదటి రోజు సమావేశాలు హైదరాబాదులోని ఏపిమాస్ ప్రధానకార్యాలయ భవనంలో జరగగా, రెండవరోజున హైదరాబాదులోని మర్రిచెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి సంస్థ (ఎం సి ఆర్ హెచ్ ఆర్ డి ఐ) లో నిర్వహించారు.

**అంకెలు చెప్పే ఎస్ హెచ్ జి విజయగాథ**

తొలిరోజు కార్యక్రమాలు ఏపిమాస్ సి ఇ ఓ , ఎం డి శ్రీ సి ఎస్ రెడ్డి స్వాగతోపన్యాసంతో ప్రారంభమయ్యాయి. ముందుగా, సహకార, అభివృద్ధి రంగాలలో మహోన్నత సేవలు అందించి, ఈ ఏడాది కన్నుమూసిన ఇలాభట్, విజయలక్ష్మీదాస్, డాక్టర్ సతీష్ తదితరులకు స్మృత్యంజలి సూచకంగా ఒక నిమిషంపాటు మౌనం పాటిద్దామని ఆయన చేసిన సూచనమేరకు సమావేశం నిమిషంపాటు మౌనంపాటించి కీర్తిశేషులైన మహనీయులపట్ల తమ గౌరవాన్ని చాటుకున్నది. అనంతరం శ్రీ సి ఎస్ రెడ్డి తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ, బ్యాంకులతో ఎస్ హెచ్ జిల అనుసంధానం తొలినాటి స్థితిగతులను, నేటి పరిస్థితులను విశ్లేషించి, ఎస్ హెచ్ జి మహిళలు సాధించిన విజయాలను వివరించారు. అంకెలు తెలిపే ఎస్ హెచ్ జిలు–బ్యాంకుల అనుసంధానం విజయగాధలను ఆయన పేర్కొంటూ, ఎస్ హెచ్ జిల పరిధిలో 14.2 కోట్ల కుటుంబాలు, 119 లక్షల సంఘాలు వున్నాయని, వీటిలో అత్యధికంగా మహిళా స్వయంసహాయ సంఘాలే వున్నాయని తెలిపారు. ఈ సంఘాల ఖాతాలలో మొత్తంగా 3 లక్షల కోట్ల రూపాయల నిధులు వున్నాయని, ఇందులో సగం సొమ్ము వారి సొంత పొదుపు నిధులు కాగా, మిగతా సగం బ్యాంకులు అందించిన రుణాలని చెప్పారు. ఇంతగా ప్రగతిపథంలో ముందుకుసాగుతున్న ఈ లక్షలాది ఎస్ హెచ్ జిల సుస్థిరాభివృద్ధి సాధనకు, స్వయంప్రతిపత్తికి చట్టపరమైన రక్షణలతోకూడిన ప్రభుత్వ విధానాలు రూపొందవలసిన అవసరం ఎంతైనా వుందని, ఇందుకోసం అందరం కృషిచేయాలని శ్రీ సి ఎస్ రెడ్డి కోరారు.

అనంతరం నాబార్డ్ మాజీ ఛైర్మన్, ఏపిమాస్ తొలి ఛైర్మన్ శ్రీ పి. కోటయ్య, మహిళాసాధికారత కోసం విశేషకృషిచేస్తున్న విశ్రాంత ఐ ఎఫ్ ఎస్ అధికారిణి శ్రీమతి సి ఎస్ రామలక్ష్మి , నాబార్డ్ మాజీ ఛైర్మన్ దాక్టర్ జి ఆర్ చింతల, సాధన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ జిజి మెమ్మెన్ ఎస్ హెచ్ జి సంస్థలతో, బ్యాంకుల అనుసంధాన కార్యక్రమంతో తమ అనుభవాలను, అభిప్రాయాలను పంచుకున్నారు. ఏపిమాస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ మధుమూర్తి వందన సమర్పణతో ఈ ప్రారంభ సదస్సు ముగిసింది.

ప్రారంభ సమావేశం అనంతరం 'భారత స్వయంసహాయ ఉద్యమ ప్రభావాలు– మహిళల గళం' అనే అంశంపై ప్లీనరీ సమావేశం జరిగింది. గిరిజా శ్రీనివాసన్

(మిగతా 32 వ పేజీలో ...)

బాధలు అందరికీ వుంటాయి, కొందరు కన్నీటితో వెల్లడిస్తారు, మరికొందరు చిరునవ్వుతో కప్పేస్తారు

# జర్మనీలో భారత బృందం అధ్యయన పర్యటన

– ఎస్. రామలక్ష్మి

జర్మనీ సహకార వ్యవస్థను అధ్యయనం చేయడానికి తొమ్మిది మంది సభ్యుల భారత బృందం 2022 నవంబర్ 28 నుండి డిసెంబర్ 2 వరకు జర్మనీని సందర్శించింది. జర్మనీలోని సహకార సంఘాలు ఎలా సుస్థిరాభివృద్ధితో పనిచేస్తున్నాయి, నియంత్రణ ఎలాంటిదో, పరిస్థితుల సానుకూలతలు ఏమిటో, పటిష్ఠమైన స్వావలంబన సంస్థలను



నిర్మించే దిశగా జర్మన్ కో–ఆపరేటివ్ ఉద్యమం ఏరీతిగా ముందడుగు వేస్తున్నదో మొదలైన కీలకాంశాలను అవగాహన చేసుకోవడం ఈ అధ్యయన పర్యటన ముఖ్య ఉద్దేశం. మనదేశంలో జాతీయ సహకార విధానాన్ని పునరుద్ధరించే సందర్భంలో, ఈ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది.

ఈ బృందంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మార్కెటింగ్, సహకార శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ చిరంజీవ్ చౌదరి, ఐఎఫ్ఎస్ , బీహార్ గ్రామీణ జీవనోపాధి పెంపుదల సొసైటీ (జీవిక), చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, శ్రీ రాహుల్ కుమార్, ఐఎఎస్, వైకుంఠ మెహతా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కోఆపరేటివ్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్ డాక్టర్ హేమ యాదవ్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ మేనేజ్‌మెంట్ (ఇర్మా) ఆనంద్, ప్రొఫెసర్ డాక్టర్. శంభుప్రసాద్, సమున్నతి అగ్రి వాల్యూ చైన్ ఫైనాన్స్ కంపెనీకి సలహాదారు శ్రీ ఎన్‌వి రమణ, తెలంగాణ స్టేట్ కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మురళీధర్, ఏపిమాస్ సిఇఓ, ఎండి శ్రీ సిఎస్ రెడ్డి, ఏపిమాస్ లీడ్ కన్సల్టెంట్ శ్రీమతి రామలక్ష్మి, ఏపిమాస్ ప్రాజెక్ట్ మేనేజర్–ఎఫ్‌పిఓ శ్రీ వేద్‌ప్రకాష్ సింగ్ ఉన్నారు.

రైఫీసెన్ డాక్టర్ హెర్మాన్ 175 సంవత్సరాల క్రితం జర్మన్‌లో సహకార ఉద్యమాన్ని ప్రారంభించారు. ప్రపంచ స్థాయిలో జర్మన్ సహకార వ్యవస్థ విజయానికి ఉద్యమ వ్యవస్థాపకుల ఆదర్శాలు, సహకార విలువలే మూలకారణం.

**సహకార విలువలు**

- స్వయం సహాయం (సహకార వ్యవస్థలోని వారందరూ తమకు తాముగా సహాయం చేసుకోవడం)
- స్వపరిపాలన
- స్వీయబాధ్యత
- సంఘీభావం

జర్మనీ సహకార వ్యవస్థ సందర్శనలో భాగంగా అధ్యయన బృందం జర్మన్ కోఆపరేటివ్ రైఫీసెన్ కాన్ఫెడరేషన్ ఇ.వి.(డిజిఆర్‌వి), రెన్యూవబుల్ ఎనర్జీ అండ్ గ్రీన్ కో ఆపరేటివ్స్, బాఫిన్ (ఫెడరల్ ఫైనాన్షియల్ సూపర్‌వైజరీ అథారిటీ), ది కోఆపరేటివ్ ఫెడరేషన్ వెసర్–ఇఎంఎస్ ఇ.వి. (జివిడబ్ల్యుఇ), కోఆపరేటివ్ అకాడమీ రాస్టేడ్ సంస్థలను సందర్శించి, ఆ ప్రతినిధులతో చర్చలు జరిపి సహకార సంఘాలు సుస్థిరతను సాధించడానికి దోహదపడే దీర్ఘకాలిక చర్యల గురించి, వ్యవస్థల గురించి తెలుసుకున్నారు. అధ్యయన బృందం మేస్కోస్వైనరీ కోఆపరేటివ్, రైఫీసెన్ బ్యాంక్లోరప్, కోఆపరేటివ్ విండ్ ఫామ్, రైఫీసెన్ మార్కెట్, డైరీ ఫామ్, వోక్స్– రైఫీసెన్ బ్యాంక్‌ను సందర్శించారు.

ఈ క్రింది అంశాలు జర్మనీ సహకార వ్యవస్థ సుస్థిరాభివృద్ధి పథంలో ముందుకుసాగడానికి మూలబలంగా



జర్మనీ అధ్యయన బృందం తాము పొందిన అనుభవాలు, నేర్చుకున్న విషయాల ఆధారంగా, భారతదేశం లోని సహకార సంఘాలు, స్వయం సహాయ ఉద్యమం, కొత్తగా వ్యవస్థీకృతమవుతున్న రైతు ఉత్పత్తి దారుల సంస్థల (ఎఫ్ పిఓ) బలోపేతం కోసం, ఇతర కొత్త తరం సహకార సంఘాల కోసం భారతదేశంలో నూతన జాతీయ సహకార విధానాన్ని రూపొందించేం దుకు జరుగుతున్న కృషిని సమన్వయ పరచడానికి జాతీయ స్థాయిలో ఏర్పాటైన కమిటీకి ఈ క్రింది సిఫార్సులు చేసింది.

- ఆడిట్, రేటింగ్, శిక్షణ, సాంకేతికత, లాబీయింగ్, సంస్థాగత రక్షణ మొదలగు సేవలను సభ్యసంస్థలకు అందించడానికి ప్రాంతీయ, జాతీయ స్థాయి సమాఖ్యల ఆవిర్భావానికి మద్దతు అందిచాలి. ఈ సమాఖ్యలను సభ్య సంఘాలు చెల్లించే రుసుముతో నిర్వహించాలి.
- 19(1) సి కింద సహకార సంఘాలను ఏర్పాటు చేసుకునే ప్రాథమిక హక్కుకు అనుగుణంగా స్వయం ప్రతిపత్తితో, స్వతంత్రంగా సంస్థలు పని చేయడానికి స్వయం సహాయ సంఘాల సమాఖ్యలకు ప్రత్యేక సహకార చట్టం రూపొందించాలి.
- సహకార సంస్థలకు పన్ను మినహాయింపులు (జివిస్టీ, ఆదాయపు పన్ను, వాట్ మొదలైనవి) వర్తింప చెయ్యాలి.
- స్వయం సహాయ సంఘాల సమాఖ్యలు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు, ఎన్ఆర్ఇ కోఆపరేటివ్‌లు మొదలైన సహకార సంస్థలతో పనిచేసే స్వయం ప్రతిపత్తి కలిగిన సహకార విశ్వవిద్యాలయాలు , శిక్షణా సంస్థలు ఏర్పాటుకావాలి
- అన్ని సహకార సంస్థలతో సమన్వయంకోసం స్వయం ప్రతిపత్తి కలిగిన జాతీయస్థాయి సంస్థను నిర్వహించాలి.

నిలుస్తున్నాయని సందర్శకులు అవగాహన చేసుకున్నారు.

1. బలమైన విధానం, నియంత్రణ వ్యవస్థ సహకారాభి వృద్ధికి ఆధారం. సహకార విలువలు, సూత్రాలు, స్వయంప్రతిపత్తిని ,స్వాతంత్రాన్ని ప్రోత్సహిస్తాయి
2. సభ్యులకు సరసమైన ధరలకు సకాలంలో సేవలను అందుబాటులో ఉండేలా చూడడం, సభ్యుల కుటుంబాలకు సన్నిహితంగా ఉండేలా చూసుకోవడం సహకార సంఘాల విజయానికి మూలం.
3. సహకార సంఘాల సమాఖ్యలు, సభ్య సహకార సంఘాలనుంచి సేవా రుసుము సేకరించి అవసరమైన సేవలను అందిస్తాయి . శిక్షణ, ఆడిటింగ్, కన్సల్టింగ్, సాంకేతికత ఆధారిత ప్రక్రియల అమలు కోసం అవసరమైన సేవలను అందిస్తాయి.
4. సభ్యుల ప్రయోజనానికి అనుగుణంగా, ఆర్థికం, వ్యవసాయం, గృహనిర్మాణం, శక్తి, వినియోగదారుల అవసరాలు మొదలైన ప్రత్యేక సహకార సంఘాలు , వాటి ప్రత్యేక సమాఖ్యల సహాయంతో ప్రైవేట్ కంపెనీలతో పోటీపడే వ్యాపార సంస్థలుగా పనిచేస్తాయి.
5. సహకార వ్యవస్థ కాలానుగుణంగా అభివృద్ధి చెందుతుంది. సభ్యులకు మాత్రమే సంబంధించినది. సహకార వ్యవస్థ ప్రభుత్వం నుండి, వృత్తిపరమైన వ్యాపార సంస్థల స్వయం ప్రతిపత్తిని కలిగి ఉంటుంది, రాజకీయాలతో సంబంధం వుండదు.

■

గెలుపు ఆనందాన్ని ఇస్తుందో లేదో కాని, మానసికానందం గెలుపు దారి చూపుతుంది

# ఉగాండా పొదుపు సంఘాల మహాసభకు ఏపిమాస్ ప్రతినిధులు

– జి.శ్రీనివాస్

ఉగాండాదేశపు జాతీయస్థాయి మైక్రోఫైనాన్స్ సంస్థల, పొదుపు సంఘాల రెండురోజుల మహాసభను 2022 నవంబర్ 29,30 తేదీలలో ఆ దేశ రాజధాని కంపాలాలో నిర్వహించారు. ఈ మహాసభకు మనదేశం ప్రతినిధులుగా నాబార్డు మాజీ చైర్మెన్ డాక్టర్ గోవింద రాజులు చింతల, ఏపిమాస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీ జి.శ్రీనివాస్ హైదరాబాద్ నుండి పాల్గొన్నారు.



గత మే నెలలో ఉగాండా దేశంలోని ఆరుగురితో కూడిన ఒక బృందం హైదరాబాద్‌లోని ఏపిమాస్ సంస్థలో శిక్షణకు వచ్చింది. తెలంగాణా రాష్ట్రంలోని స్వయంసహాయ సంఘాలను, సంస్థలను పరిశీలించి, ఆ సంస్థల సభ్యులతో, ప్రతినిధులతో చర్చించి స్వయంసహాయ ఉద్యమానికి సంబంధించిన అనేక విషయాలను వారు అవగాహన చేసుకున్నారు.

నాటి బృందంలో కేర్ ఇంటర్నేషనల్ – ఉగాండా సభ్యులు, ప్రభుత్వ ఫైనాన్సు, ప్లానింగ్ అధికారులు, మకేరేరే బిజినెస్ స్కూల్ సభ్యులు పాల్గొన్నారు. నాడు ఏపిమాస్ సందర్శనలో తీసుకున్న నిర్ణయం ప్రకారం జాతీయస్థాయి మైక్రో ఫైనాన్స్ సంస్థల, పొదుపు సంఘాల రెండురోజుల మహాసభను వారు నిర్వహించారు.

ఈ మహాసభనుకు దాదాపు 300 మంది ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. ముఖ్యంగా ప్యానల్ చర్చలు, ప్లీనరీలు మొదలగు మెరుగైన పద్ధతులలో మహాసభను నిర్వహించారు.

సెంట్రల్ బ్యాంక్ రెగ్యులేటర్ ద్వారా మైక్రో ఫైనాన్స్ , సేవింగ్స్ గ్రూప్ నిబంధనలు అనే అంశం పైన డాక్టర్ గోవింద రాజులు చింతల భారతదేశ అనుభవాలను వివరించారు. జాతీయ పొదుపు సంఘాల విధానపరమైన అంశాలలో తలెత్తుతున్న సమస్యలు అనే అంశం పైన శ్రీ జి. శ్రీనివాస్ ఏపిమాస్ అనుభవాన్ని పంచుకున్నారు.

రెండు రోజుల పాటు జరిగిన మహాసభలో ఉగాండా దేశ వైస్ ప్రెసిడెంట్, పార్లమెంట్ స్పీకర్ , ప్లానింగ్, ఫైనాన్స్‌శాఖ మంత్రి , వివిధ ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల ప్రతినిధులు పాల్గొని వారి అభిప్రాయాలను తెలియజేశారు.

ఈ మహాసభలో ఏపిమాస్ ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఏపిమాస్ పనితీరును పలువురు కొనియాడారు. ■



# భాగస్వామ్యంతోనే ఎఫ్ పి ఓ లకు ఉజ్వల భవిష్యత్తు

**– ఎస్. ప్రహల్లాద**

సన్నకారు, చిన్న రైతులతో స్వయంపోషక ' రైతు ఉత్పత్తిదారు సంస్థలను' (ఎఫ్ పి ఓ లను / ఎఫ్ పి సి లను) ఏర్పరచి వాటి ద్వారా సభ్య రైతులకు కావలసిన వివిధ రకాల ఉత్పాదకాలను సముచిత ధరలకు అందిస్తూ, వారు పండించిన ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించుట ద్వారా వారికి గిట్టుబాటు ధరలను అందించాలన్న లక్ష్యంతో ఏపిమాస్ ఆంధ్రప్రదేశ్, బీహార్ తెలంగాణా రాష్ట్రాలలో వివిధ రకాల కార్యక్రమాలను విజయవంతంగా అమలు జరుపుతున్న విషయం మహిళా సాధికారత పాఠకులకు సుపరిచితమే.

రైతు ఉత్పత్తిదారు సంస్థలు స్వయం పోషకత్వ దిశగా ముందుకు సాగుటకు ఏపిమాస్ ఆర్థికంగాను, సాంకేతికంగాను తోడ్పాటు అందించడమేకాక ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలతో భాగస్వామ్య ఒప్పందాలు చేసుకొని సభ్య రైతులకు వివిధ రకాల సేవలను అందించుటకు రైతు ఉత్పత్తిదారు సంస్థలను ప్రోత్సహిస్తున్నది. ఏపీమాస్ తన సిబ్బందితో ఒకవైపు రైతు ఉత్పత్తిదారు సంస్థలకు తోడ్పాటు అందించడమే కాక వివిధ రకాల ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలతో ఒప్పందాలు చేసుకొని రైతు ఉత్పత్తిదారు సంస్థల సభ్యులకు వివిధ రకాల సేవలు అందించడంలో తన వంతు కృషి చేస్తున్నది.

ఇప్పటివరకు ఏపిమాస్ సంస్థ ద్వారా ఎఫ్ పి ఓ లు / ఎఫ్ పి సి లు ఐదు రకాల భాగస్వామ్యాలను ఏర్పాటు చేసుకున్నాయి. అవి: (1) మార్కెటింగ్ కార్యక్రమాలకోసం:22 భాగస్వామ్యాలు (2) రైతు ఉత్పత్తిదారు సంస్థలను బలోపేతం చేయడంకోసం: 6 భాగస్వామ్యాలు (3) సిబ్బంది నియామకం కోసం:ఒక భాగస్వామ్యం (4) సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించడంకోసం: 17 భాగస్వామ్యాలు (5) ఆర్థిక లావాదేవీలకోసం:7 భాగస్వామ్యాలు మొత్తం 52 భాగస్వామ్యాలు ఏర్పాటయ్యాయి. ఆ వివరాలను చూద్దాం.

**1. మార్కెటింగ్ కార్యక్రమాల కోసం 22 భాగస్వామ్యాలు**

| క్ర.సం. | సంస్థ పేరు | చేపట్టే కార్యక్రమాలు |
|---|---|---|
| 1. | ఏ పి ఎఫ్ పి ఎస్ – గుంటూరు | రైతు సంస్థల సభ్యుల నుండి కూరగాయలు, పండ్లు కొనుగోలు |
| 2. | ఎల్ ఇ ఎ ఎఫ్ – బెంగుళూరు | |
| 3. | మార్కెటింగ్ శాఖ, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం | |
| 4. | మెట్రో – క్యాష్ & క్యారి, బెంగుళూరు | |
| 5. | బిగ్ బాస్కెట్, బెంగుళూరు | |
| 6. | స్విగ్గి, బెంగుళూరు | |
| 7. | తెలుగు పికిల్స్, హైదరాబాదు | |
| 8. | క్రిషి యోగ్, హైదరాబాదు | |
| 9. | నింజా కార్ట్, బెంగుళూరు | |
| 10. | సబ్జి మండి, బెంగుళూరు | |
| 11. | గ్లోబల్ ప్రెష్, చిత్తూరు | |
| 12. | సఫల్ / దీహత్, బెంగుళూరు | |
| | ప్రియ పికిల్స్, విజయవాడ | |

మంచివారికి నియమాలు పాటించమని చెప్పవలసిన పనిలేదు, చెడ్డవారికి చెప్పే ప్రయోజనం లేదు

| క్ర.సం. | సంస్థ పేరు | చేపట్టే కార్యక్రమాలు |
|---|---|---|
| 13. | ఏపీ మార్క్‌ఫెడ్, విజయవాడ | ఎరువులు, పశువుల దాణా |
| 14. | కోరమాండల్ లిమిటెడ్, విజయవాడ | ఎరువులు, క్రిమిసంహారక మందుల కొనుగోలు |
| 15. | భారమతి, పూణే | పసువుల దాణా, పసువుల టానిక్‌లు |
| 16. | మహేంద్ర విత్తనాలు, చిక్ బల్లాపుర | విత్తనఉల్ల గడ్డలు |
| 17. | సంసిప్ ప్రాసెసింగ్ కంపెని, శ్రీనివాసపురము | టమాటాల కొనుగోలు |
| 18. | జైన్ ప్రాసెసింగ్ కంపెని, చిత్తూరు | టమాటాల కొనుగోలు |
| 19. | ఫుడ్ , ఇన్స్ ప్రాసెసింగ్ కంపెని, చిత్తూరు | టమాటాల కొనుగోలు |
| 20. | ఈ ఫ్రెష్, హైదరాబాదు | లెక్కల నిర్వహణ సాఫ్ట్‌వేర్ |
| 21. | ఇఫ్కొ లి. | వివిధ రకాల వ్యవసాయ పనిముట్లు |
| 22. | ఫర్టీస్ ఇండియ | ఎరువుల కొనుగొలు |

**2. రైతు ఉత్పత్తిదారు సంస్థలను బలోపతం చేయడం కోసం 6 భాగస్వామ్యాలు**

| క్ర.సం. | సంస్థ పేరు | చేపట్టే కార్యక్రమాలు |
|---|---|---|
| 1. | ఉద్యానశాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం (యంఐడిహెచ్-5,ఆర్‌కెవివై-3)(MIDH5, RKVY-3) | రైతు ఉత్పత్తిదారు సంస్థలను బలోపేతం చేయుట |
| 2. | నాబార్డు | రైతు ఉత్పత్తిదారు సంస్థలను బలోపేతం చేయుట |
| 3. | ఎస్ ఎఫ్ ఎ సి | రైతు ఉత్పత్తిదారు సంస్థలను బలోపేతం చేయుట |
| 4. | జాతీయ సహకార అభివృద్ధి సంస్థ | రైతు ఉత్పత్తిదారు సంస్థలను బలోపేతం చేయుట |
| 5. | ఇందిర క్రాంతి పథం 111 | రైతు ఉత్పత్తిదారు సంస్థలను బలోపేతం చేయుట |
| 6. | డిజిఆర్‌వి / ఆజీవ | లింగవివక్షను అరికట్టుటు |

**3. ఆర్థిక లావాదేవీల కోసం 7 భాగస్వామ్యాలు**

| క్ర.సం. | సంస్థ పేరు | చేపట్టే కార్యక్రమాలు |
|---|---|---|
| 1. | సమున్నతి ఫైనాన్స్ లి., | వ్యాపార రుణాలు (నిమ్మనపల్లి, మదనపల్లి , రామసముద్రం) |
| 2. | ఇండియన్ బ్యాంక్ | వ్యాపార రుణాలు (నిమ్మనపల్లి, మదనపల్లి, పలమనేరు) |
| 3. | కెనరా బ్యాంక్ | వ్యాపార రుణాలు |
| 4. | నాబ్ కిసాన్ | వ్యాపార రుణాలు |
| 5. | ఐ.సి.డి.పి | సబ్సిడీ , రుణాలు |
| 6. | క్రెడిట్ ఎ.ఐ | వ్యవసాయ ఇన్‌పుట్స్ కొనుగోలు కోసం, క్రెడిట్ కార్డ్స్ |
| 7. | ఉద్యాన శాఖ, ఏ.పి. ప్రభుత్వం | ఎఫ్.పి.ఓ లకు ఈక్విటి నిధుల మంజూరు |

నీ ప్రత్యర్థులను మన్నిస్తూనే వుండు , నీ మన్నింపే వారిని బెంబేలెత్తిస్తుంది

**4. సిబ్బంది నియామకం కోసం ఒక భాగస్వామ్యం**

| క్రసం. | సంస్థ పేరు | చేపట్టే కార్యక్రమాలు |
|---|---|---|
| 1. | శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయము, తిరుపతి | ఇంటెన్సిప్ కలిపించుట , సిబ్బంది నియామకం |

**5. సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించడానికి 16భాగస్వామ్యాలు**

| క్రసం. | సంస్థ పేరు | చేపట్టే కార్యక్రమాలు |
|---|---|---|
| 1. | ప్రపంచ కూరగాయల సంస్థ | కూరగాయల పంటలకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం |
| 2. | ఆర్ బి విత్తనాలు - బెంగుళూరు | అధిక దిగుబడినిచ్చే వంగడాలను పెంపొందించుట |
| 3. | సెల్కో ఫౌండేషన్ -క్రిషి బదలావ్ - బెంగుళూరు | సభ్య రైతులలో సౌరశక్తి పరికరాలను ప్రోత్సహించుట |
| 4. | డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం | కూరగాయల పంటలకు ఆధునిక పరిజ్ఞానమందించుట |
| 5. | అచార్య రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం | వ్యవసాయ రంగంలో ఆధునిక పరిజ్ఞానం పెంపొందించుట, వ్యవసాయ పరికరాలను ప్రోత్సహించుట |
| 6. | క్రిషి విజ్ఞాన కేంద్రం, కలికిరి | సాంకేతిక పరిజ్ఞానం పంపకం |
| 7. | పశు వైద్యశాఖ, ఏ.పి. ప్రభుత్వం | అధిక పోషక శక్తి గల పశుగ్రాసం పెంపుదల |
| 8. | ఉద్యానశాఖ, ఏ.పి. ప్రభుత్వం | రైతు అద్దె కేంద్ర నిర్వహణ (మదనపల్లి&నిమ్మనపల్లి మం) |
| 9. | శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం తిరుపతి | అధిక పాలను ఇచ్చే పోషక పదార్థాలకు ప్రోత్సాహం, |
| 10. | రైతు సాధికారత సంస్థ, ఏ.పి. ప్రభుత్వం | పశువుల దాణాలో నాణ్యత పరిశీలన |
| 11. | ఏ.పి. నీటి పారుదల , జీవనోపాధుల అమలు పథకం | పెట్టుబడి లేని వ్యవసాయానికి ప్రోత్సాహం |
| 12. | (ఏ పి ఐ ఎల్ ఐ పి) ఎన్ ఐ పి హెచ్ ఎం, హైదరాబాదు | ఉత్పాదక పెంపుదల కార్యక్రామాలు (అధిక దిగుబడినిచ్చే వంగడాలకు ప్రోత్సాహం) |
| 13. | వెకూల్, బెంగుళూరు | మొక్కల ఆరోగ్యం నిర్వహణ |
| 14. | ఏపి సమగ్ర నీటిపారుదల , వ్యవసాయ పరివర్తన | కూరగాయల మార్కెటింగ్ |
| 15. | పథకం (ఏ పి ఐ ఐ ఎ టి పి) ఎ ఇ ఐ ఎన్ లక్సంబర్గ్ | చెరువుల నీటి నిర్వహణ( కలికిరి మండలం) ఆహారము, పశుగ్రాస భద్రత |
| 16. | ఏ.పి. సూక్ష్మ నీటిపారుదల శాఖ | చిన్న, సన్నకారు రైతులలో సూక్ష్మ నీటిపారుదలకు ప్రోత్సాహం |

## మామిడి రైతులకు యాజమాన్య పద్ధతులపై అవగాహన

సదుం ఎఫ్‌పిఓ ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో మామిడి రైతులకు సస్య రక్షణ, యాజమాన్యం పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవనశాఖ అధికారి శ్రీ మధుసూదన్‌రెడ్డి, శాస్త్రవేత్త శ్రీ శ్రీనివాసులురెడ్డి, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శ్రీ పెద్దిరెడ్డి, ఎంపిపి శ్రీ యల్లప్ప, హెచ్‌ఓ సంతోష కుమారి ఎఫ్‌పిఓ చైర్మన్ శ్రీ సోమశేఖర్ రెడ్డి, ఏపిమాస్ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీ ప్రహ్లాద సంఘ సభ్యులు 180 మంది, యితరులు పాల్గొన్నారు. ■

విభిన్న ఫలితాలు వస్తాయనే ఆశతో ఒకే పనిని ఒకే రకంగా పదే పదే చేయడాన్ని మించిన అవివేకం ఏముంటుంది?

# ఎఫ్.పి.ఓలకు స్వయంనియంత్రణపై జాతీయస్థాయి శిక్షణ

– జి. శ్రీనివాస్

రైతు ఉత్పత్తిదారుల సంస్థలలో (ఎఫ్ పి ఓలు / ఎఫ్ పి సిలలో) స్వయం నియంత్రణపై ఏపిమాస్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఏపిమాస్ శిక్షణ కేంద్రంలో 19-12-2022 నుండి 22-12-2022 వరకు నాలుగు రోజుల పాటు జాతీయ స్థాయిలో శిక్షణ నిర్వహించటం జరిగినది. ఈ శిక్షణకు ఆరు రాష్ట్రాల నుండి పది స్వచ్ఛంద సంస్థలకు చెందిన 21 మంది అభ్యాసకులు పాల్గొన్నారు. మూడు రోజులపాటు శిక్షణ, కామారెడ్డి జిల్లాలోని ధరణి ఎఫ్.పి.ఓలో ఒకరోజు అవగాహన పర్యటన ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి జర్మనీకి చెందిన డి.జి.ఆర్.వి సంస్థ ఆర్థిక సహకారం అందించింది.



శిక్షణ ప్రారంభం కార్యక్రమంలో ఏపిమాస్ సి ఇ ఓ, ఎం డి శ్రీ సి.యస్.రెడ్డి పాల్గొని భారతదేశంలోని రైతు ఉత్పత్తిదారు సంస్థల, సమాఖ్యల స్థితిగతులను, ఆ సంస్థల బలోపేతానికి అనుసరించవలసిన విధానాలను వివరించారు.

అనంతరం ఏపిమాస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ యన్.మధుమూర్తి ఏపిమాస్ నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల గురించి వివరించారు. అభ్యాసకులు వారి వారి సంస్థలద్వారా యఫ్.పి.ఓలకోసం, సమాఖ్యల కోసం చేస్తున్న కార్యక్రమాలను వారితో వివరింపజేశారు. రైతు సంస్థలలో తలెత్తుతున్న సమస్యలను పేర్కొని, వాటి నివారణ గురించి వివరించారు

ఏపిమాస్ లీడ్ కన్సల్టెంట్ శ్రీమతి రామలక్ష్మి రైతుసంఘాలు, సంస్థల ఆవశ్యకత గురించి, రైతు సంస్థలలో స్వయం నియంత్రణ ఉద్యమ కార్యక్రమాల అమలు, తదితర వివిధ అంశాల గురించి వివరించారు.

శ్రీ జి. శ్రీనివాస్ సమాఖ్యల నిర్మాణం, మహాసభ, పాలకవర్గం, పదాధికారుల వివిధ బాధ్యతలపై అవగాహన కల్పించారు. నాయకత్వం, బాధ్యతలు గురించి ఎన్నికలు నిర్వహించే విధానం గురించి కూడా వివరించారు

శ్రీ మురళి జాజున, శ్రీ మహేష్ అలగప్ప రైతు ఉత్పత్తిదారు సంస్థల అంతర్గత నియంత్రణ, సభ్యులే సంస్థలను నిర్వహించు కోవలసిన ఆవశ్యకత గురించి, వివిధ శిక్షణ పద్దతుల గురించి వివరించారు.

శ్రీ వేద్ ప్రకాష్ రైతు ఉత్పత్తిదారు సంస్థల సభ్యులకు కలిగే లాభాలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

శ్రీ కిషోర్ కుమార్ రైతు ఉత్పత్తిదారు సంస్థలలో చట్టపరంగా చేయవలసిన కార్యక్రమాలను వివరించారు.

ఈ ఫ్రెష్ వ్యాపార సంస్థ శ్రీ మురళీకృష్ణ , శ్రీ అంజిరెడ్డి వారి ఎఫ్.పి.ఓ లలో వ్యాపార, ఆధునిక పద్ధతులను తెలిపారు.

శిక్షణ కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలో ధరణి రైతు ఉతత్తిదారుల సంస్థ పరిధిలోని రైతు సంఘాలు, గ్రామ రైతు సంఘాలు, ధరణి రైతు ఉతత్తిదారుల సంస్థలలో ఒక రోజు క్షేత్ర సందర్శన సాగించిన అభ్యాసకులు ఆ సంస్థల ప్రతినిధులతో సమావేశమై సంఘాలు, సంస్థల నిర్వహణపై నేరుగా సభ్యులతో మాట్లాడి అవగాహన పొందారు. ఎఫ్.పి.ఓ చేస్తున్న వ్యాపార





కార్యక్రమాలను పరిశీలించారు. అభ్యాసకులు క్షేత్ర సందర్శనలో నేర్చుకున్న విషయాలపై చర్చించి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. జీవనోపాధి కార్యక్రమాలు, విధి విధానాలు, సంఘాలలో అమలు గురించి వారు తెలుసుకున్నారు.

చివరిగా వారితో ఒక చక్కని నిర్వహణ ప్రణాళికను తయారు చేయించటం జరిగింది.

ఈ విధంగా నాలుగు రోజుల పాటు జరిగిన శిక్షణ గురించి అభ్యాసకులు మాట్లాడుతూ శిక్షణ ఎంతో ఉత్సాహంగా, విజ్ఞానదాయకంగా జరిగిందని , శిక్షణ ఇచ్చిన రిసోర్స్ పర్సన్‌లకు , శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఏపిమాస్ సంస్థకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ■

# 2022లో అత్యధికంగా అమ్ముడుపోయిన కూరగాయ టమాట

**డి**జిటల్ యుగం పుణ్యమా అని దేశంలో ఆన్‌లైన్ సేల్స్ వేగం పుంజుకుంటున్నాయి. ఈ నయా ట్రెండ్‌కు కరోనా సంక్షోభం మరింత ఊతమిచ్చింది. గాడ్జెట్లు, దుస్తులు వంటి వస్తువులే కాకుండా నిత్యా వసరాలు, కూరగాయల కోసం కూడా ఆన్‌లైన్ ఆర్డర్లపైనే ఆధార పడుతున్న కస్టమర్లు క్రమంగా పెరుగుతున్నారు.



మరి ముగింపు దశకు చేరుకున్న 2022లో ఏయే నిత్యావసరాలకు ఆన్‌లైన్‌లో ఎంత గిరాకీ లభించిందనే ఆసక్తికరమైన విషయాలను ఆన్‌లైన్ గ్రాసరీ షాపింగ్ ప్లాట్‌ఫామ్ 'బిగ్ బాస్కెట్' వెల్లడించింది. ఈ మేరకు 2022 వార్షిక రిపోర్ట్‌ను విడుదల చేసింది.

బిగ్ బాస్కెట్ ట్యాప్‌పై కస్టమర్లు 2022లో పెద్ద సంఖ్యలోనే ఆర్డర్లు ఇచ్చారు. ప్రత్యేకంగా కూరగాయల కోసం చాలామంది ఆధారపడ్డారు. మరి 2022లో కస్టమర్లు బిగ్ బాస్కెట్‌పై ఎక్కువగా ఏ వెజిటెబుల్ కోసం ఆర్డర్ చేశారు? దేనికి డిమాండ్ ఎక్కువగా ఉంది? అంటే కొనుగోళ్ళు ఎక్కువగా ఉంటే ఆలుగడ్డ లేదా ఉల్లిగడ్డ అని చాలామంది మది లో మెదలొచ్చు. కానీ ఈ రెండింటినీ అధిగమించి టమాట మొదటి స్థానంలో నిలిచింది. 2022లో టమాట అత్యధికంగా అమ్ముడు పోయిందని బిగ్‌బాస్కెట్ పేర్కొంది. ఇంకా కొత్తిమీర కూడా బిగ్‌బాస్కెట్‌పై భారీగా అమ్ముడుపోయింది. 2022లో ఏకంగా 400కేజీల కొత్తిమీరకు ఆర్డర్లు వచ్చాయని తెలిపింది. ■

మూర్ఖుడు తాను చాలా తెలివిగలవాణ్ణని అనుకుంటాడు, కాని వివేకి తాను మూర్ఖుణ్ణనే అనుకుంటాడు

# కూలీల స్థాయినుంచి జాతీయ ఉత్తమ స్థాయికి !

ఏదైనా పని దొరికితే వాళ్లకి పండగే. ఎందుకంటే ఆ రోజుకు పస్తులుండవు మరి. పని లేని సమయంలో బీడీలు చుడుతూ పిల్లల కడుపు నింపేవారు. అలాంటి గడ్డు పరిస్థితుల్లో పొదుపు వాళ్లకి చక్కని దారి చూపించింది. భవిష్యత్తు గురించి ఆలోచించే శక్తినిచ్చింది. 2003లో మండల సమాఖ్యను ఏర్పాటు చేశారు. 2006లో రిజిస్ట్రేషన్ చేయించారు. తొలినాళ్ళలో సభ్యులందరూ నెలకి రూ. 10 దాచుకొనేవారు. నెమ్మదిగా పెంచుకుంటూ వచ్చారు. బ్యాంకర్లు రుణాలు ఇవ్వడంతో వాయిదాలను క్రమం తప్పకుండా చెల్లించేవారు. ఆ ఆర్థిక క్రమశిక్షణ వారిని ఉత్తమంగా నిలిపింది.

| సమాఖ్య వివరాలు | |
|---|---|
| గ్రామపంచాయతీలు | : 24 |
| గ్రామసంఘాలు | : 537 |
| సభ్యులు | : 5616 |

స్వయం సహాయ సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు ఇవ్వడం ప్రారంభించి మూడు దశాబ్దాలు పూర్తయిన సందర్భంగా నాబార్డు, డీజీఆర్వీ జర్మనీ సహకారంతో ఏపీమాస్, ఎనేబుల్ నెట్ వర్క్ సంయుక్తంగా 2022 సంవత్సరానికి గాను జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ మండల సమాఖ్యలను ఎంపిక చేయాలని నిర్ణయించాయి. ఇందుకు సర్వే చేపట్టింది. 2020-21, 2022-23- ఆర్థిక సంవత్సరాల్లో సంఘాలు తీసుకున్న రుణాలు, రికవరీ, ఆర్థికాభివృద్ధి, క్రమశిక్షణ, రిజిస్టర్ల నిర్వహణ, సమావేశాల తీరు తదితర అంశాలపై చేపట్టిన అధ్యయనంలో కామారెడ్డి మండల సమాఖ్య జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది.

**సామాజిక కార్యక్రమాలు**

- గుప్పెడు బియ్యం పథకం ద్వారా మండలంలోని 60 మంది నిరుపేద మహిళలకు సాయం అందించారు.
- విద్యానిధిలో భాగంగా పేద పిల్లలను గుర్తించి యూనిఫాం, బస్ పాస్, పుస్తకాలు వితరణ చేశారు.
- దివ్యాంగులకు ఉపకరణాలు ఇచ్చారు. సదరం క్యాంపులు నిర్వహించి ధృవ పత్రాలు జారీ చేయించారు.
- కోవిడ్ సమయంలో 20 వేల మాస్కులు కుట్టించి సభ్యులకు పంపిణీ చేశారు.

**సొంతంగా రుణాలు ఇచ్చేలా...**

ప్రతి సభ్యురాలు జీవనోపాధుల పథకం కింద స్వయం ఉపాధి పొందేలా చూడటమే మా సమాఖ్య ఆశయం. పొదుపు పెంచుకుంటూ సొంతంగా రుణాల్ని స్థాయికి సభ్యులు ఎదగాలన్నదే సంకల్పం.

*– శ్రీలత, అధ్యక్షురాలు*

**ఆర్థిక స్వావలంబన**

సమాఖ్యకు 2004-05 లో ప్రభుత్వం నుంచి సీఐఎఫ్ రూపంలో రూ. 88.72 లక్షలు వచ్చాయి. వాటిని గ్రామ సంఘాలకు రుణాల రూపేణ ఇచ్చి, రికవరీ చేస్తూ ప్రస్తుతం కార్పస్ ఫండ్‌ను రూ. 2,36,46,876 కు పెంచుకున్నారు. దీంతోపాటు ఏటా సుమారు రూ. 15 లక్షల ఆదాయం పొందుతున్నారు. తమ పరిధిలో ముగ్గురు సిబ్బందికి వేతనాలు ఇస్తూ కార్యాలయ నిర్వహణ సొంతంగా చూసుకుంటున్నారు. సమాఖ్య పరిధిలోని 537 సంఘాలకు రూ. 150 కోట్ల మేర రుణాలు అందించారు. స్త్రీనిధి కింద జీవనోపాధుల పెంపుదల నిమిత్తం రూ. 32 కోట్ల మేర ఇచ్చారు.

■

## రైతు సంఘాలు పంటలను ఎగుమతి చేయాలి

భువనగిరి జిల్లా కేంద్రంలోని పశుసంవర్ధక శాఖ సమావేశ మందిరంలో భువనగిరి జిల్లాకు సంబంధించిన 18 రైతు ఉత్పత్తి సంఘాలతో పంటల ఎగుమతి చేయాలని వాటి అవకాశాలు, పాటించవలసిన జాగ్రత్తలు, లైసెన్సుల గూర్చి సమావేశం జరిగింది. సమావేశంలో జిల్లా వ్యవసాయ అదికారి అనురాధ, నాబార్డు జిల్లా అభివృద్ధి అధికారి వినయ్ కుమార్, అపెడ సంస్థ నుండి పెద్ద స్వామి, గంగాధర్ పాల్గొన్నారు. ■

చదవని అక్షరాస్యుడు నిరక్షరాస్యుని కంటె ఏం మెరుగు ?

# వృద్ధులకూ స్వయం సహాయ సంఘాలు

## 60 ఏండ్లు నిండినవారితో 'ఎల్డర్లీ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్'

తెలంగాణా రాష్ట్రంలో 18 నుంచి 60 ఏండ్ల వరకు ఉన్న మహిళలకు డ్వాక్రా గ్రూపులు ఉన్నట్లే వృద్ధులకూ స్వయంసహాయక సంఘాలు ఏర్పాటు కాబోతున్నాయి. వృద్ధుల సంరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా అమలు చేస్తున్న ఏజీఆర్ఏఎస్ఆర్ స్కీమ్‌లో భాగంగా ఎల్డర్లీ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ (ఈఎస్‌హెచ్‌జీ)లను ఏర్పాటు చేసేందుకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్), పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. బీహార్‌లో గత పదేండ్లుగా విజయవంతంగా నడుస్తున్న ఇలాంటి సంఘాలు ఈ ఏడాది ఏపీ, కర్నాటక, ఒడిశా, తమిళనాడు సహా 15 రాష్ట్రాల్లో ఏర్పాటయ్యాయి. త్వరలో మన రాష్ట్రంలోనూ ఏర్పాటు కానున్నాయి.

గ్రామాల్లో 60 ఏండ్లు నిండిన వృద్ధులను గుర్తించాలని ఇప్పటికే సెర్ప్ సిబ్బందికి డీఆర్డీఓలు మౌఖికంగా ఆదేశాలు జారీ చేశారు. ఈఎస్‌హెచ్‌జీల్లో 60 ఏండ్లు నిండిన పురుషులు, మహిళలు ఒకే గ్రూపులో ఉండొచ్చు. లేదా వేర్వేరుగా సంఘాలు ఏర్పాటు చేసుకోవచ్చు. కానీ ఒక గ్రూపులో కనీసం 10 మంది ఉండాలి. గిరిజన ఆవాసాల్లో కనీసం ఐదుగురు సభ్యులతోనూ గ్రూపు ఏర్పాటు చేసుకోవచ్చు. వీరిలో తమ వ్యక్తిగత పనులను తామే చేసుకుంటూ, జీవన ఉపాధి కోసం ఇతర పనులను చేసుకోగలిగేవాళ్లను ఒక కేటగిరీగా, వ్యక్తిగత పనులును తామే చేసుకుంటూ ఉపాధి కోసం పనులు ఏమీ చేసుకోలేని వారిని మరో కేటగిరీగా గుర్తిస్తారు.

మానసికంగా కుంగిపోతున్న వృద్ధులను ఒకచోట చేర్చి ఆహ్లాదకరమైన వాతావరణంలో మాట్లాడుకునేలా ప్రోత్సహించడం, సమాజంలో గౌరవప్రదంగా జీవించేలా మనోధైర్యాన్ని కల్పించడం ఈ సంఘాల ప్రధాన ఉద్దేశం.

**కేంద్రం నుంచి 50 వేల సాయం..**

కొత్తగా ఏర్పాటైన డ్వాక్రా సంఘాలకు రివాల్వింగ్ ఫండ్ రూపంలో ఆర్థిక సాయం చేసినట్లే ఎల్డర్లీ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్‌కూ కేంద్రం సహాయం అందించనుంది.



గ్రూప్ ఫార్మేషన్ చేసి పోర్టల్‌లో ఎంట్రీ చేయగానే రూ. 5 వేలు, గ్రూపు ట్రైనింగ్, ఓరియంటేషన్ కోసం మరో రూ. 5వేలు, ఫస్ట్ ఇయర్ ఇన్వెస్ట్ ఫండ్ కింద రూ. 15 వేలు, రెండో ఏడాది రూ. 25 వేలు కలిపి మొత్తం రూ. 50 వేలు జమ చేయనుంది.

సొంతంగా ఆదాయం పెంచుకోవాలని భావించే సీనియర్ సిటిజన్స్‌కు మెరుగైన ట్రైనింగ్ ఇప్పించి బ్యాంక్ నుంచి రుణాలు అందేలా చూస్తారు. డెయిరీ, కిచెన్ గార్డెనింగ్, టీచింగ్, క్యాండిల్ మేకింగ్, హైటెక్ వెజిటబుల్స్, కుట్లు, పౌల్ట్రీ, పుట్టగొడుగుల పెంపకం, ఔషధ మొక్కలు, కూరగాయల విత్తనోత్పత్తి, పండ్ల నర్సరీ నిర్వహణ లాంటి పనుల్లో శిక్షణ ఇస్తారు. ■

దేనికీ నిలబడలేని వాడివి దేనికైనా పడిపోగలవు సుమా!

# ఎఫ్ పి ఓలకు కేంద్రం నుంచి రూ.15 లక్షలు!

రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం మరో ముందడుగుకు సిద్ధమవుతున్నది. రైతులను మరింత ఆర్థికంగా ఆదుకునేందుకు వ్యవసాయ వ్యాపారాలకు భారీ మొత్తం అందజేయనున్నది. వాస్తవానికి పీఎం కిసాన్ సమ్మాన్ యోజన పథకం కింద రైతుల ఖాతాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం ఆరు వేల రూపాయల నగదును జమ చేస్తోంది. అయితే యిప్పుడు 'పిఎం కిసాన్ ఎఫ్‌పిఓ యోజన' పేరిట మరో అద్భుతమైన పథకాన్ని తీసుకొచ్చింది. ఇందులో ఆరువేలు కాదు ఏకంగా రూ. 15 లక్షలను యివ్వనున్నది.

ఈ పథకం లబ్ధిదారులకు మరింత ప్రయోజనకరంగా ఉండేలా ఎఫ్ పి ఓల (రైతు ఉత్పత్తిదారు సంఘాలు) ప్రాతిపదికగా నిధులను సమకూర్చనుంది. సభ్య రైతులు కొత్తగా వ్యవసాయ వ్యాపారం ప్రారంభించడానికి వీలుగా ఒక్కొక్క ఎఫ్‌పిఓకు రూ. 15 లక్షల నిధులు సమకూర్చనున్నది.

**లాగిన్ పద్ధతి**

1. నేషనల్ అగ్రికల్చర్ ఫార్మెట్ అధికారిక వెబ్‌సైట్లో ఎఫ్‌పిఓ ఎంపికపై క్లిక్ చేయండి.
2. ఇప్పుడు లాగిన్ ఎంపికపై క్లిక్ చేయండి.
3. ఇప్పుడు లాగిన్ ఫారమ్ తెరవబడుతుంది. దీనిలో వినియోగదారు పేరు పాస్‌వర్డ్, క్యాప్చర్ కోడ్‌ను నమోదు చేయండి.
4. ఇప్పుడు మీరు లాగిన్ అవుతారు.

**రైతులకు ఇప్పుడు పెద్ద ప్రయోజనం..**

- పిఎం కిసాన్ ఎఫ్‌పిఓ యోజన పథకం కింద, రైతులకు భారీ ప్రయోజనాలు లభిస్తాయి.
- దీంతో రైతు సోదరులు సులభంగా కొత్త వ్యాపారాన్ని ప్రారంభించగలుగుతారు.





**దరఖాస్తు ప్రక్రియ ఇలా..**

1. నేషనల్ అగ్రికల్చరల్ ఫార్మేట్ వెబ్‌సైట్‌కి వెళ్లండి.
2. ఇక్కడ ఎఫ్‌పిఓ ఎంపికపై క్లిక్ చేయండి.
3. దీని తర్వాత 'రిజిస్ట్రేషన్' ఎంపికకు వెళ్లండి.
4. ఇప్పుడు రిజిస్ట్రేషన్ ఫారమ్‌లో కోరిన సమాచారాన్ని పూరించండి.
5. ఇప్పుడు పాసుబుక్ లేదా రద్దు చేయబడిన చెక్కు, ఐడి రుజువును స్కాన్ చేసి, దానిని అప్‌లోడ్ చేసి సమర్పించండి.

- ఈ పథకం కింద ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్‌కు ప్రభుత్వం రూ. 15 లక్షలు ఇస్తుంది.
- దీన్ని సద్వినియోగం చేసుకోవడానికి 11 మంది రైతులు కలిసి ఒక సంస్థ లేదా కంపెనీని ఏర్పాటు చేసుకోవాలి.
- ఈ నిధులతో, వ్యవసాయ సంబంధిత పరికరాలు లేదా ఎరువులు, విత్తనాలు లేదా మందులను కొనుగోలు చేసుకోవచ్చు.

■

MAHILA SADHIKARATHA

# మహిళా సాధికారత

స్వయంసహాయ ఉద్యమ సమాచార తెలుగు మాస పత్రిక

mas

# 2023

## జనవరి

| ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 15 | 16 | 17 | 18 | 19 | 20 | 21 |
| 22 | 23 | 24 | 25 | 26 | 27 | 28 |
| 29 | 30 | 31 | | | | |

## ఫిబ్రవరి

| ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|
| | | | 1 | 2 | 3 | 4 |
| 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 |
| 19 | 20 | 21 | 22 | 23 | 24 | 25 |
| 26 | 27 | 28 | | | | |

## మార్చి

| ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|
| | | | 1 | 2 | 3 | 4 |
| 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 |
| 19 | 20 | 21 | 22 | 23 | 24 | 25 |
| 26 | 27 | 28 | 29 | 30 | 31 | |

## ఏప్రిల్

| ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|
| 30 | | | | | | 1 |
| 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 |
| 16 | 17 | 18 | 19 | 20 | 21 | 22 |
| 23 | 24 | 25 | 26 | 27 | 28 | 29 |

## మే

| ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|
| | 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 |
| 14 | 15 | 16 | 17 | 18 | 19 | 20 |
| 21 | 22 | 23 | 24 | 25 | 26 | 27 |
| 28 | 29 | 30 | 31 | | | |

## జూన్

| ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|
| | | | | 1 | 2 | 3 |
| 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 |
| 18 | 19 | 20 | 21 | 22 | 23 | 24 |
| 25 | 26 | 27 | 28 | 29 | 30 | |

నీవు మంచి చేసినా తోటివారు నిన్ను స్వార్థపరుడని, కుతంత్రుడని విమర్శించవచ్చు; అయినా మంచే చెయ్యి

MAHILA SADHIKARATHA

# మహిళా సాధికారత

స్వయంసహాయ ఉద్యమ సమాచార తెలుగు మాస పత్రిక

mas

## 2023

### జులై

| ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|
| 30 | 31 | | | | | 1 |
| 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 |
| 16 | 17 | 18 | 19 | 20 | 22 | 22 |
| 23 | 24 | 25 | 26 | 27 | 28 | 29 |

### ఆగష్టు

| ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|
| | | 1 | 2 | 3 | 4 | 5 |
| 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| 13 | 14 | 15 | 16 | 17 | 18 | 19 |
| 20 | 21 | 22 | 23 | 24 | 25 | 26 |
| 27 | 28 | 29 | 30 | 31 | | |

### సెప్టెంబర్

| ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|
| | | | | | 1 | 2 |
| 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 |
| 17 | 18 | 19 | 20 | 21 | 22 | 23 |
| 24 | 25 | 26 | 27 | 28 | 29 | 30 |

### అక్టోబర్

| ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 15 | 16 | 17 | 18 | 19 | 20 | 21 |
| 22 | 23 | 24 | 25 | 26 | 27 | 28 |
| 29 | 30 | 31 | | | | |

### నవంబర్

| ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|
| | | | 1 | 2 | 3 | 4 |
| 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 |
| 19 | 20 | 21 | 22 | 23 | 24 | 25 |
| 26 | 27 | 28 | 29 | 30 | | |

### డిసెంబర్

| ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|
| 31 | | | | | 1 | 2 |
| 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 |
| 17 | 18 | 19 | 20 | 21 | 22 | 23 |
| 24 | 25 | 26 | 27 | 28 | 29 | 30 |

నిజాయితీగా, నిష్కపటంగా వుండడం నీకు హాని చేయవచ్చు;అయినా నీవు

# తక్కువ ఖర్చుతో బయో డైనమిక్ కంపోస్ట్ !

– బి.ఈ. అనిల్‌కుమార్, అగ్రికల్చర్ ఆఫీసర్

ప్రస్తుతం మనం అనుసరిసరిస్తున్న వ్యవసాయ పద్ధతులలో రసాయనిక వ్యవసాయం చాలా ఎక్కువ శాతం అనుసరణలో ఉన్నది. మనం మన పూర్వీకుల వ్యవసాయ పద్ధతులను , వారు అనుసరించిన వ్యవసాయ ప్రక్రియలను వదిలిపెట్టి మనం కేవలం రసాయనిక ఎరువులను వేసి పంటలు పండిస్తున్నాం. మన పూర్వీకులు చేసే వ్యవసాయం ఎలాగంటే వారు కేవలం ఫలసాయం పొందడానికి మాత్రమే కాకుండా నేల ఆరోగ్యం బాగుకోసం కూడా పంటలు పండించేవారు.నేలలో ఉన్న కోటానుకోట్ల సూక్ష్మ జీవరాసులకు ఎటువంటి హాని చేయకుండా వ్యవసాయం చేసేవారు. కాని ఇప్పుడు అలా కాకుండా కేవలం మనం బాగుపడడం కోసమే అనగా డబ్బుల కోసమే వ్యవసాయం చేస్తున్నాం. ఇలా మనదేశంలో ఎక్కువగా రసాయనిక ఎరువు వేయడం వలన భూమిలోని వివిధ జీవరాసులు చాలావరకు వాటి సంతతి లేకుండా అంతరించిపోయాయి. వ్యవసాయ భూములన్నీ కూడా నిస్సారం అయిపోతున్నాయి. వ్యవసాయ భూములన్నీ కూడా బీడు భూములుగా మారుతున్నాయి

కావున మనం రసాయనిక ఎరువులు వేయకుండా పశు వుల ఎరువు, పచ్చిరొట్ట ఎరువులుగా ఉన్న వాటిని మనం భూమిలో వేస్తే భూమిలో ఉన్న సూక్ష్మజీవులు వాటిని ఆహారంగా తిని భూమికి, పంటలకు కావలసిన సహజ ఎరువును అందిస్తాయి. మనపొలాలు తిరిగి సారవంతమైన భూములుగా మారుతాయి. మృదువుగా వుండే మట్టి బండలాగా మారడానికి కారణం కేవలం రసాయనిక ఎరువుల వాడకం అని చెప్పవచ్చు. కావున మన పొలాలను ఆరోగ్యమైన, అన్ని పోషకాలు కలిగిన భూములుగా మార్చుకోవలంటే మనం తప్పకుండా ప్రకృతితో అనుబంధం ఏర్పరచుకొని, ప్రకృతి వ్యవసాయం చేయాలి. మన పూర్వీకులు చెప్పి దానిలో ముఖ్యంగా మనం పండించే దానిలో పై భాగం మనది, మధ్యలో ఉన్నాయి. మన పశువులకి, క్రింది భాగం మన భూమికి అని అంటే పంట పండించాక వచ్చే ఫలం మనది. అలాగే గడ్డి మన పశువుల కోసం, పంట క్రింది భాగం అనగా పంట మొదళ్ళు మన భూమి ఇస్తే అది క్రుళ్లి తిరిగి ఎరువుగా మరి భూమికి మరియు పంటకు కావలసిన ఎరువును ఇస్తుంది. ఈ పంట వ్యర్థాలు కుళ్ళి మంచి సారవంతమైన ఎరువుగా మారి భూమిని సారవతం చేస్తాయి

డీనిలో భాగంగానే ఏపిమాస్, ఎయిఐఎన్ సంస్థల సహకారంతో నిర్వహిస్తున్న 'క్లైమేట్ స్మార్ట్ విలేజ్ ప్రాజెక్ట్' ద్వారా చిన్న చిన్న గ్రామాలలో ఉన్న సన్న, చిన్నకారు రైతులకు ప్రకృతి వ్యవసాయాన్ని గురించి అవగాహన కల్పిస్తున్నాము. ఈ ప్రాజెక్టులో ముఖ్యంగా భూమి సంరక్షణ, నీటి సంరక్షణ, వాతావరణ మార్పులకు అనుగుణమైన వ్యవసాయ విధానాలను అనుసరిస్తూ, పల్లెలు గ్రామాలలో వాతావరణ మార్పులను తట్టుకొని పంటలు పండిచే వ్యవసాయ కార్యక్రమాలను ప్రోత్సహించడం జరుగుతున్నది.

అందులో భాగంగానే పంటలనుండి వచ్చే వ్యర్థ పదార్థాలను, కొన్ని పచ్చిరొట్ట ఎరువులను యిచ్చే చెట్ల ఆకులను ఉపయోగించుకొంటూ వాటిని కంపోస్ట్ ఎరువుగా ఎలా తయారు చేసుకోవాలో రైతులకు నేర్పిస్తున్నాము. ఈ కంపోస్ట్ ఎరువులు ముఖ్యంగా 3 రకాలు

1. బయో డైనమిక్ కంపోస్ట్
2. లివింగ్ సాయిల్ కంపోస్ట్
3. వర్మి కంపోస్ట్

బయో డైనమిక్ కంపోస్ట్‌లో పంటల వ్యర్థ పదార్థాలను ఉపయోగించుకుని మంచి నాణ్యమైన, సారవంతమైన ఎరువును తయారు చేసుకోవచ్చు. ఈ ఎరువును వేస్తే భూమి సారవతంగా మారుతుంది, నాణ్యమైన ఆరోగ్యకరమైన పంటలు పండుతాయి.

**బయో డైనమిక్ కంపోస్ట్ తయారీ ఆవశ్యకత**

బయో డైనమిక్ కంపోస్ట్ ఎందుకు చేయాలంటే పంటను పండించిన తర్వాత దానినుండి వచ్చే వ్యర్థపదార్థాలను కాల్చి వేయకుండా దానిని ఉపయోగించుకొంటూ దానితో పాటు చెట్ల వ్యర్థాలు, కుళ్లిన కూరగాయలు, పశువుల పచ్చిపేడ వంటి వ్యర్థాలను ఉపయోగించుకొని కంపోస్ట్ చేసుకొంటే మనకు మంచి నాణ్యమైన, అధిక పోషకాలు కలిగిన ఎరువును చాలా తక్కువ ఖర్చుతో తయారు చేసుకోవచ్చు.

**బయో డైనమిక్ కంపోస్ట్ తయారీకి కావాలిన పదార్థాలు**

పంట వ్యర్థాలు, ఎండుగడ్డి, పచ్చి గడ్డి, కుళ్లిపోయిన కూరగాయలు, 100 కేజిల పశువుల పేడ, 200లీ నీరు, 5 కేజిల బోరు పిండి, 100 గ్రా సున్నం, బయో డైనమిక్ ఎలిమెంట్స్.

**బయో డైనమిక్ కంపోస్ట్ తయారీ విధానం**

బయో డైనమిక్ కంపోస్ట్ తయారీలో నేల నుండి ఒక అడుగు ఎత్తులో ఒక వేదికను (బేస్మెంట్ ను) తయారు చేసుకోవాలి. దానిపైన ఎండు గడ్డిని 2 అడుగుల మందంతో వేయాలి. దానిని బాగా నీటితో తడపాలి. దాని మీద పేడ నీళ్ళు పోయాలి. ఆ తరువాత పచ్చిగడ్డి, కుళ్లిన కూరగాయలు వేసుకోవాలి. ఇలా ప్రతి 2 అడుగుల మందంతో ఎండు గడ్డి, పచ్చి గడ్డిని పొరలు పొరలుగా వేసుకోవాలి. దాని పైన బోరు పిండి, సున్నం, బూడిద, పేడ నీళ్ళు చల్లుకోవాలి. ఆ పైన కంపోస్ట్, మధ్యలో బయో డైనమిక్ కంపోస్ట్ ఎలిమెంట్స్ (బడ్ 500, 501, 502, 503, 504, 505, 506, 507) వేయాలి. ఇలా వేసుకోవడం అయిన తరువాత దానిని ఎండకు, వానకు దెబ్బతినకుండా కాపాడుకోవాలి. అలా 4 నుండి 6 నెలలు చూసుకొంటే మనకు మంచి నాణ్యమైన, అధిక పోషకాలు కలిగిన ఎరువు తయారు అవుతుంది.

**బయో డైనమిక్ కంపోస్ట్ తయారీ వల్ల లాభాలు :**

- మన పంటల నుండి వచ్చే వ్యర్థ పదార్థాలను కాల్చి వేయకుండా దానిని ఉపయోగించి మంచి నాణ్యమైన, అధిక పోషకాలు కలిగిన ఎరువును చాలా తక్కువ ఖర్చుతో తయారు చేసుకోవచ్చు.
- కంపోస్ట్ తయారీ వల్ల రసాయనిక ఎరువుల వాడకం తగ్గుతుంది.
- రసాయనిక ఎరువుల వాడకం తగ్గించడం వల్ల భూమి ఆరోగ్యాన్ని మెరుగుపరచవచ్చు.
- భూమిలో ఉన్న సూక్ష్మజీవుల ఉధృతి పెంచి వాటి నుండి నేలలో అధిక పోషకాలను, అధిక దిగుబడిని సాధించవచ్చు.
- భూమికి ఎటువంటి ఎరువులు వాడనందువల్ల పంటలు ఆరోగ్యంగా ఉంటాయి. ఆరోగ్యకరమైన పంటలను తినడం వల్ల మన ఆరోగ్యం కూడా రోగాల బారిన పడకుండా కాపాడుకోవచ్చు.

ఇలాంటి అనేక రకాలుగా ప్రకృతితో సంబంధం ఏర్పర్చుకొని వాతావరణ మార్పుకు అనుగుణంగా వ్యవసాయ కార్యక్రమాలను చేపడుతూ, నేలలో సారవతం పెంచడానికి




బయో డైనమిక, లివింగ్ సాయిల్ కంపోస్ట్, వర్మి కంపోస్ట్, పచ్చిరొట్ట ఎరువులు, పంట మార్పిడి, ఉలవలు వంటి పంటలతో నేల కప్పి ఉంచడం వంటి కార్యక్రమాలతో, బయో డైనమిక్ కంపోస్ట్‌ను 60 మంది రైతులతో, లివింగ్ సాయిల్ కంపోస్ట్‌ను, 41 మంది రైతులతో, వర్మి కంపోస్ట్‌ను 30 మంది రైతులతో, నల్లమడ మండలాల్లో క్లైమేట్ స్మార్ట్ విలేజ్ ప్రాజెక్టు ద్వారా చేపట్టడం జరిగినది.

బయో డైనమిక్ ఎరువును వేసుకోవడంవల్ల చాలామంది రైతులు తమకు చాలా ఖర్చు తగ్గింది అని, మంచి కొత్త పద్ధతులను నేర్పించారని, మంచి ఎరువును వేయడం వలన మంచి ఆరోగ్యమైన అధిక దిగుబడి సాధించవచ్చని రైతులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ■

**కొన్ని సంవత్సరాల నీ కృషిని ఒక్క రాత్రిలో ఎవరో ధ్వంసం చేయవచ్చు ; అయినా కృషి చేస్తూనే వుండు**

# క్యాన్సర్‌ను జయించి.. వ్యాపారంలో రాణిస్తూ..!

ప్రకృతి మనకు ప్రసాదించే ప్రతి పదార్థం సకల పోషకాల మిళితం. అయితే వివిధ పద్ధతుల్లో వాటిని ప్రాసెస్ చేసే క్రమంలో ఆ పోషకాలు కనుమరుగవుతున్నాయి. వీటిని తీసుకుంటే లేనిపోని అనారోగ్యాల్ని కొని తెచ్చుకున్నట్లే! స్వీయానుభవంతో ఈ విషయం తెలుసుకుంది మహబూబ్‌నగర్ జక్లపల్లికి చెందిన 60 ఏళ్ల కొట్ల జయమ్మ. ఆరోగ్యకరమైన జీవనశైలితో ప్రమాదకర రొమ్ము క్యాన్సర్ను జయించిన ఆమె.. ఇదే ఆరోగ్యాన్ని అందరికీ చేరువ చేయాలనుకుంది. ఈ ఆలోచనతోనే ఎద్దు గానుగ నూనె తయారుచేయడం ప్రారంభించింది. తనతో పాటు నలుగురూ అభివృద్ధి చెందాలన్న సదుద్దేశంతో ఎంతోమందికి ఉపాధి కల్పిస్తూ, మరెంతోమందికి ఉచితంగా శిక్షణ ఇస్తోన్న జయమ్మ.. తన వ్యాపార ప్రయాణాన్ని 'వసుంధర.నెట్'తో ప్రత్యేకంగా పంచుకున్నారు.

మాది మహబూబ్‌నగర్ జిల్లా జక్లపల్లి. నేను ఏడో తరగతి వరకు చదువుకున్నా. గతంలో వ్యవసాయం, పాల వ్యాపారం చేసేవాళ్లం. మొదట్నుంచీ నాకు ఆరోగ్యానికి సంబంధించిన అంశాల గురించి తెలుసుకోవాలన్న ఆతృత ఎక్కువ. ఈ క్రమంలో ఆరోగ్యానికి సంబంధించిన అవగాహన కార్యక్రమాలు ఈ చుట్టుపక్కల ఎక్కడ జరిగినా వెళ్లేదాన్ని. అలా చిరుధాన్యాలు, ఎద్దు గానుగ నూనె.. వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలుసుకున్న నేను.. అప్పట్నుంచి వీటిని నా జీవనశైలిలో చేర్చుకున్నా.

**'ఆరోగ్యదాయని'కి బీజం అలా!**

నాకు గతంలో రొమ్ములో గడ్డ ఉందని తేలింది. పరీక్షలు చేయించుకుంటే రొమ్ము క్యాన్సర్ పాజిటివ్ వచ్చింది. ఆపై ఆపరేషన్ చేసి గడ్డ తొలగించారు. తిరిగి కోలుకునే క్రమంలో చిరుధాన్యాలు, ఎద్దు గానుగ నూనె.. వంటివి ఎంతగానో ఉపకరించాయి. గత మూడేళ్లుగా ఇదే ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటిస్తున్నా. ఈ క్రమంలోనే ఎద్దు గానుగ నూనె తయారుచేయాలన్న ఆలోచన వచ్చింది. మొదట మా కుటుంబ సభ్యులు, బంధువుల కోసం ఒక ఎద్దు గానుగను ప్రారంభించాం. మంచి స్పందన రావడంతో గానుగల సంఖ్యను పెంచుతూ పోయాం. ఇప్పుడు పది గానుగలతో పదకొండు రకాల నూనెల్ని తయారుచేస్తున్నాం. ఎద్దు గానుగ నూనె ఆరోగ్యప్రదాయిని కాబట్టి.. మా వ్యాపారానికి 'ఆరోగ్యదాయని' అని పేరు పెట్టుకున్నాం.



**ఏ నూనె.. ఎందుకోసం..?**

మొదట్లో ఆరు నూనెలతో ప్రారంభించి.. ఇప్పుడు పదకొండు రకాల నూనెలు తయారుచేస్తున్నాం. పల్లీ, నువ్వులు, కుసుమ, గడ్డి నువ్వులు, అవిసెలు, ఆవాలు, బాదం, కొబ్బరి.. ఇవి మనం వంటల్లో ఉపయోగించేవి. కానుగ, వేప.. వంటివి సేంద్రియ వ్యవసాయం కోసం తయారు చేస్తున్నాం. అలాగే మా వద్ద తయారయ్యే ఇప్ప నూనెను దీపం కోసం వినియోగించచ్చు. వీటికి సంబంధించిన ముడి సరుకులు ఎక్కువగా ఉత్పత్తయ్యే ఆయా రాష్ట్రాల రైతుల దగ్గర్నుంచి కొనుగోలు చేస్తున్నాం.

ఇక వీటి తయారీ విషయానికొస్తే.. ఒక గానుగలో 13 కిలోల ముడిసరుకును వేసి.. నీళ్లు చల్లుతూ ఎద్దు సహాయంతో గానుగను తిప్పుతాం. ఇలా ఉత్పత్తైన నూనెను వడకట్టి మూడు రోజుల పాటు ఎండలో ఉంచుతాం. ఈ క్రమంలో మిగతా అవశేషాలన్నీ అడుగుకు దిగిపోయి.. స్వచ్ఛమైన నూనె పైకి తేలుతుంది. ఇలా తయారైన నూనెను మా వద్దకొచ్చే వినియోగదారులతో పాటు హోల్‌సేల్ మార్కెట్లో విక్రయిస్తున్నాం. అది కూడా ప్లాస్టికేతర ప్యాకింగ్.. అంటే స్టీలు డబ్బాలు, గాజు సీసాలు.. వంటి వాటికి ప్రాధాన్యం ఇస్తున్నాం. ఇక ఈ నూనె తయారీలో పరిశుభ్రత, ఇతర నాణ్యతా ప్రమాణాల విషయాల్లో ఏమాత్రం రాజీ పడట్లేదు.

గెలుపు నీకు నకిలీ స్నేహితులను, అసలైన శత్రువులను అందించవచ్చు;అయినా గెలుపే లక్ష్యంగా ముందడుగు వెయ్యి



నెలకు ఒక్క గానుగతో 500 లీటర్ల చొప్పున.. పది గానుగలతో గరిష్టంగా 5000 లీటర్ల దాకా నూనె ఉత్పత్తి అవుతుంది. ఈ నూనెను వర్షాకాలంలో మూడు నెలలు, శీతాకాలంలో ఆరు నెలలు, వేసవిలో తొమ్మిది నెలల దాకా నిల్వ చేసుకోవచ్చు. నూనె తీశాక మిగిలిన పిప్పిని పశువుల దాణా కోసం స్థానికంగా విక్రయిస్తున్నాం.

**ఉపాధి.. ఉచిత శిక్షణ!**

ఈ వ్యాపారంతో కొంతమందికి ఉపాధి కల్పించడమే కాదు.. ఔత్సాహికులకు ఉచితంగా శిక్షణ కూడా ఇస్తున్నాం. క్షేత్రస్థాయిలో సాగే ఈ శిక్షణలో భాగంగా నూనె తయారీ, గానుగ ఏర్పాటు చేసుకోవడానికి బ్యాంకు రుణాలు తీసుకోవడం, గానుగలపై సబ్సిడీ, ముడిసరుకులు–మార్కెటింగ్.. వంటి అనేక అంశాలపై అవగాహన కల్పిస్తాం. ఒక్కో నూనె వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించీ వివరిస్తాం. ఇలా ఇప్పటివరకు సుమారు 500 మంది మా దగ్గర శిక్షణ పొంది.. సొంతంగా వ్యాపారం పెట్టుకున్నారు. ఇక వ్యాపారంలో ఆర్జించిన లాభాలతో స్థానికంగా ఉన్న ప్రభుత్వ పాఠశాల, దేవాలయంలో పలు అభివృద్ధి పనులు చేశాం.

**అక్కడ ఎన్నో విషయాలు తెలుసుకున్నా!**

నాకు గతంలో పాల వ్యాపారం చేసిన అనుభవం ఉంది.. అయినా వ్యాపారానికి సంబంధించి మరింత లోతుగా తెలుసుకునే అవకాశం వీ–హబ్ నాకు కల్పించింది. బ్యాంకు రుణాలు ఎలా తీసుకోవాలి? పన్నులెలా కట్టాలి? వ్యాపారం ఎలా చేయాలి? ఒకవేళ నష్టాలొస్తే ఎలా ఎదుర్కోవాలి?.. వంటి విషయాలెన్నో ఈ సంస్థ ద్వారా నేర్చుకున్నా.

ఇప్పటికీ వాళ్ల నుంచి కావాల్సిన మద్దతు, ప్రోత్సాహం అందుతున్నాయి. ఎన్డీటీవీ నుంచి 'శ్రేష్ఠ్ ఐకాన్ ఆఫ్ భారత్' అనే అవార్డు కూడా అందుకున్నాం.

**అదే నా లక్ష్యం!**

ప్రస్తుతం మా నూనెల్ని హైదరాబాద్‌కు చెందిన ఓ సంస్థ కొనుగోలు చేసి.. కొన్ని దేశాలకు ఎగుమతి చేస్తోంది. వినియోగదారుల ఆదరణను పరిగణనలోకి తీసుకొని భవిష్యత్తులో మరిన్ని ఆరోగ్యకరమైన నూనెలు తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఈ క్రమంలో గానుగల సంఖ్యను కూడా పెంచే యోచనలో ఉన్నాం. అందరికీ అందుబాటులో ఉండేలా స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన ఎద్దు గానుగ నూనె తయారు చేయడమే మా లక్ష్యం!

**అధైర్యపడద్దు!**

సాధారణంగా వ్యాపారం అంటేనే రిస్క్ ఎక్కువ. ఇది దృష్టిలో పెట్టుకొని చాలామంది 'ఈ వయసులో వ్యాపారం నీకు సాధ్యమవుతుందా?' అని సందేహించారు. కానీ నేను వాళ్ల మాటలు పట్టించుకోకుండా ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాను. వ్యాపారం ప్రారంభించాలనుకునే ప్రతి ఒక్కరికీ ఇది కావాలి. ఎన్ని సవాళ్లు ఎదురైనా అధైర్యపడకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలి.

– ఈనాడు సౌజన్యంతో

■

అయిదారేళ్ల పిల్లలకు అర్థమయ్యేటట్టు చెప్పలేకపోతే ఆ విషయం నీకే అర్థం కాలేదన్న మాట

# కొత్త ఏడాది ఈ పది సూత్రాలను పాటిద్దాం!

ఇవాళ, రేపు, ఎల్లుండి, మర్నాడు.. ఎప్పుడైనా సరే మనం ఆరోగ్యాన్నే కోరుకుంటాం. కోరుకోవాలి కూడా. అందుకే పాత ఏడాది వెళ్లిపోయి, కొత్త సంవత్సరం వచ్చిన ప్రతిసారీ మనం తీసుకునే నిర్ణయాల్లో ఒక్కటైనా ఆరోగ్య తీర్మానం ఉంటుంది. బరువు తగ్గాలనో, యోగా నేర్చుకోవాలనో, శాకాహారిగా మారిపోవాలనో... ఏదో ఓ నిర్ణయానికి వస్తాం. ఈ పది ప్రమాణాలకూ సిద్ధపడితే ఆరోగ్యంగా, ఆనందంగా ఉంటాం. కొత్త ఏడాది నుంచీ దినచర్యలో వీటిని భాగం చేసుకోండి. ఆ మార్పు కొద్దిరోజులు ఇబ్బంది పెట్టినా..ఆ తర్వాత అనేక ఇబ్బందుల నుంచి కాపాడుతుంది.

**హలో డాక్టర్..**


క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకునే వారితో పోలిస్తే.. అసలు చేయించుకోని వారు సగటున తొమ్మిదేళ్ల ముందుగా చనిపోతున్నట్టు ఒక అధ్యయనం వెల్లడించింది. మీ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగిన ఒక ఫ్యామిలీ డాక్టర్ ఉండటం అన్ని విధాలా మంచిది. ఏ వయసు వారైనా సరే.. కనీసం ఏడాదికోసారి హెల్త్ చెకప్ తప్పనిసరి.

**బుధవారం.. బరువువారం**

కొత్త ఏడాదిలో ఏలాగైనా సరే బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్నారా? అయితే వారానికి ఒకసారి తప్పకుండా బరువు చూసుకోవాలి. అది కూడా ప్రతి బుధవారం అయితే మనకు కచ్చితమైన రీడింగ్ వస్తుంది. ఎందుకంటే, బుధవారం వారానికి మధ్యలో ఉంటుంది. ఇటీవల పీఎల్ఓఎస్ వన్ అనే ఒక పత్రికలో ప్రచురించిన అధ్యయనం ప్రకారం.. మాటిమాటికీ బరువు చూసుకునేవారు త్వరగా బరువు తగ్గుతున్నారని తేలింది. అలాగే వారం రోజులకు మించి బరువు చూసుకోని వాళ్లు బాగా లావైపోయారట. నిజమే, బరువు చూసిన ప్రతిసారీ బాధ్యత పెరుగుతుంది.

**బరువులెత్తండి**

వయసు పెరిగేకొద్దీ మన శరీరంలోని అస్థిపంజర కండరం క్షీణిస్తూ ఉంటుంది. వృద్ధాప్య లక్షణాలను అదుపు చేయాలంటే.. ఈ కండరాలను రక్షించుకోవాలి. రోజూ బరువులెత్తే వ్యాయామాలు చేయడం ద్వారానే ఇదంతా సాధ్యం. నడుము చుట్టుకొలతను మనిషి ఆరోగ్యానికి సూచికలా చెప్పవచ్చు. దీన్ని తగ్గించుకోవడం వల్ల వయసు వేగానికి పగ్గాలు వేయవచ్చని చెబుతున్నారు నిపుణులు. ఇందుకోసం కండరాల్ని బలపరిచే వ్యాయామాలతో పాటు పొత్తికడుపు దగ్గరి కొవ్వును కరిగించే ఏరోబిక్స్ తరహా కసరత్తుల్నీ చేయాలి.



**జై.. వేగన్!**

జంతు ఉత్పత్తులను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల ఊబకాయం, అధిక రక్తపోటు, మధుమేహం, గుండెజబ్బులు, క్యాన్సర్లు వస్తున్నాయని అనేక అధ్యయనాలు నిర్ధారించాయి. అందుకే ఈ ఏడాది తీర్మానాల్లో కూరగాయలు, ఆకుకూరలతో వండిన ఆహారాలను ఆరగించాలని నిర్ణయించుకోండి. మాంసం, చీజ్, ఐస్‌క్రీమ్, పాలు లాంటి వాటిని కూడా అచ్చంగా మొక్కల ఉత్పత్తుల నుంచే తయారు చేస్తున్నారు. పాలు, పాల పదార్థాల వినియోగాన్ని బాగా

తగ్గించుకోవాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్న నేపథ్యంలో వాటికి దూరంగా ఉండండి. పక్కా వేగన్ అంటే.. పాలు, పెరుగులాంటివి కూడా తీసుకోని శాకాహారులు అన్నమాట.

**'ప్యాకేజ్డ్'కు దూరం**

కేకులు, కుకీలు, డోనట్స్ సహా నేరుగా తినేందుకు వీలైన ప్యాకేజ్డ్ ఫుడ్స్లో శక్తి, చక్కెరలు, సంతృప్త కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల స్థూలకాయం బారినపడే ప్రమాదం ఉందని యూనివర్సిటీ ఆఫ్ నార్త్ కరోలినా పరిశోధనలో వెల్లడైంది. అందుకని, ఈ ఏడాది రెడీమేడ్ చిరుతిళ్లకు దూరంగా ఉండాలని తీర్మానించుకోండి.

**జీవిత లక్ష్యాలు**

ప్రతి మనిషీ చేయాల్సిన పనులు, సాధించాలనుకున్న లక్ష్యాలు చాలా ఉంటాయి. వృత్తిపరంగా కొన్ని టార్గెట్స్ పెట్టుకుంటాం. వాటిని సమీక్షించుకొని కొత్త ఏడాదిలో ఎలా ముందుకెళ్లాలన్నది నిర్ణయించుకోండి. ఆధ్యాత్మికంగా, భావోద్వేగాల పరంగా, అనుబంధాల పరంగా, ఆర్థికంగా.. ఇలా మీరు ఏం కోరుకుంటున్నారో, ఆ మజిలీని చేరుకోవడానికి ఏం చేయదలచుకుంటున్నారో కూడా ఆలోచించుకోండి. అవసరమైన ప్రణాళికనూ రచించుకోండి.

**కారణాలు అన్వేషించండి**

అసలెందుకు ఆరోగ్య తీర్మానాలు? అనే ప్రశ్నకు సరైన జవాబు వెతకండి. రోగాలు దరిచేరకుండా ఉండేందుకా, ఏక్దమ్ ఫిట్గా కనిపించేందుకా? మీ మనసులోని మాటను ఓ కాగితం మీద రాసుకోండి. తీర్మానాల అమలు గాడి తప్పినప్పుడు పునఃసమీక్షించుకోడానికి ఈ పత్రం పనికొస్తుంది.

**శ్వాసమీద ధ్యాస**

మనిషికి శ్వాస కీలకమైంది. ప్రాణవాయువు నుంచే ప్రాణశక్తి లభిస్తుంది. శ్వాసను నియంత్రించడం ద్వారా దీర్ఘాయువు లభిస్తుందని పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. శ్వాసమీద ధ్యాసపెట్టి ధ్యానం చేయడం ద్వారా ఆందోళన, కుంగుబాటు నుంచి బయటపడొచ్చని, అధిక రక్తపోటును, మధుమేహాన్ని అదుపుచేయవచ్చనీ ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. కాబట్టి, కొత్త ఏడాది ధ్యానం, ప్రాణాయామం



జీవనశైలిలో భాగం చేసుకోండి.

**నిద్రకు ప్రాధాన్యం**

నిద్రలేమి జీవక్రియలో మార్పులకు కారణం అవుతుంది. దీనివల్ల అతితిండి, ఊబకాయం లాంటి సమస్యలు తలెత్తుతాయి. నిద్ర తగ్గినప్పుడు మనం ఒత్తిడిలో ఉన్నామనే సంకేతాన్ని తీసుకుంటుంది శరీరం. దీంతో స్ట్రెస్ హార్మోన్ అయిన కార్టిసోల్ విడుదల అవుతుంది. దానివల్ల శరీరంలో ఇన్సులిన్ ఉత్పత్తి పెరిగి మధుమేహం బారిన పడతారు. అలా కాకుండా చక్కగా నిద్రపోవాలంటే ముందుగా గదిని చీకటిగా మార్చుకోవాలి. నిద్రకు ముందు తిండి, వ్యాయామం వద్దు. స్నానం చేసి, టీవీ ఆపేసి, లైట్ల వెలుతురును తగ్గించి పడుకునేందుకు సిద్ధమవ్వండి. పరిసరాలు కూడా శరీరాన్ని నిద్రకు సమాయత్తం చేస్తాయి. రాత్రిపూట ఆల్కహాల్, కెఫీన్ పదార్థాలకు దూరంగా ఉండండి.

**పోలిక మానుకోండి**

ఎదుటివాళ్లతో పోల్చుకోవడం, అందులోనూ సెలెబ్రిటీలతో పోల్చుకోవడం ఆత్మస్థయిర్యాన్ని దెబ్బతీస్తుంది. ఏ విషయంలో అయినా మనకన్నా మెరుగ్గా ఉండేవాళ్లు, తక్కువగా ఉండేవాళ్లు, రెండు రకాల మనుషులూ ఉంటారు. కానీ ఇతరులతో పోల్చుకోవడం వల్ల అనవసరమైన కోరికలు పెరుగుతాయి. అర్థంలేని చికాకు, సమయం వృథా తప్ప సాధించేది ఏమీ ఉండదు. ప్రపంచంలో మీకు మీరే ప్రత్యేకం. మిమ్మల్ని మీరు ప్రేమించుకోండి. సంతోషంగా ఉండండి. హ్యాపీ న్యూ ఇయర్.

నమస్తే తెలంగాణ సౌజన్యంతో

■

**అందరూ ఘనకార్యాలు చేయలేకపోవచ్చు,కాని ప్రతి ఒక్కరూ ఏదో ఒక చిన్నపనిని అంకితభావంతో చేయవచ్చు కదా!**

# ఇంద్రవెల్లి రైతులను ఆదర్శంగా తీసుకుంటాం



ఇంద్రవెల్లి మండల గిరిజన రైతులు సంఘటితమై పత్తి జిన్నింగ్, దాల్ మిల్లును నడపడం అభినందనీయమని, వారిని ఆదర్శంగా తీసుకుని ఇతర రాష్ట్రాల రైతులను సంఘటితం చేస్తామని దేశంలోని వివిధ రాష్ట్రాల రైతు సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ఏపీమాస్ ఆధ్వర్యంలో జాతీయస్థాయి క్షేత్రస్థాయి సందర్శనలో భాగంగా ఇంద్రవెల్లి మండలం ఎమాయి కుంట గ్రామంలోని రైతు ఉత్పాదక సంఘం ఏర్పాటు చేసిన పత్తి జిన్నింగ్ మిల్లును పరిశీలించారు.

ఏపీమాస్ ఆధ్వర్యంలో దేశంలోని తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, కేరళ, బీహార్, పశ్చిమ బెంగాల్, ఢిల్లీ, ఉత్తర్‌ప్రదేశ్, అసోం, త్రిపుర రాష్ట్రాలకు చెందిన ప్రాజెక్టు మేనేజర్లు, ప్రతినిధులు ఇంద్రవెల్లికి వచ్చారు.

ఏపీమాస్ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ వేద్ ప్రకాశ్ మాట్లాడుతూ... దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రాజెక్టు మేనేజర్లు, ప్రతినిధులు దేశంలోని వివిధ రాష్ట్రాల్లోని రైతులు సంఘటితంగా ఉండి పరిశ్రమలు నడుపుతున్న వారిపై అధ్యయనం చేస్తున్నారన్నారు. సీఈఓ కమలాకర్, రైతు సంఘం డైరెక్టర్లు ఆత్రం భీంరావు, గోడం నాగోరావులువారికి రైతుల వాటాధనం, బ్యాంకు రుణాలు, నాబార్డు ఆర్థిక సహాయం, వ్యాపార లావాదేవీలు, సంఘంలోని సభ్యులకు కలిగే లాభాలను వివరించారు. ■

## ఢిల్లీలో సబ్ రిజిస్ట్రార్ ఉద్యోగాలన్నీ మహిళలకే!

రెవెన్యూ వ్యవస్థలో సబ్ రిజిస్ట్రార్ ఉద్యోగాలు ఎంతో కీలకమైనవి. ఈ నేపథ్యంలో ఢిల్లీలో లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా కీలక ప్రతిపాదన చేశారు. ఢిల్లీ పరిధిలో 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉండగా, అన్నింటా మహిళలనే సబ్ రిజిస్ట్రార్లుగా నియమించాలని ఆయన ఢిల్లీ సీఎస్నరేశ్ కుమార్‌కు నిర్దేశించారు. సబ్ రిజిస్ట్రార్లుగా మహిళలు ఉంటే అవినీతి తగ్గుతుందని, అధికారిక కార్యకలాపాల్లో తీవ్ర జాప్యానికి అడ్డుకట్ట పడుతుందని, ప్రజలపై వేధింపులు ఉండవని లెఫ్టినెంట్ గవర్నర్ కార్యాలయం ఓ ప్రకటనలో పేర్కొంది. సాధారణ పౌరులతో ప్రభుత్వ సంబంధాల పరంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ముందు వరుసలో ఉంటాయని వివరించింది. ■

# ఆదాయం, భద్రతతో కూడిన పెట్టుబడి పథకం పి పి ఎఫ్

**మ**నలో చాలామంది పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పి పి ఎఫ్ ) గురించి వినే ఉంటారు. ఆకర్షణీయమైన పన్ను ప్రయోజనాలతో కూడిన సురక్షితమైన, దీర్ఘకాలికపెట్టుబడుల్లో ఇదొకటి. ఇందులో పెట్టుబడి, నిర్వహణ చాలా సులభం. దీర్ఘకాలంలో మీకు మంచి రాబడిని అందిస్తుంది.

**పి పి ఎఫ్ ఖాతా ప్రారంభించాలంటే ...**

పి పి ఎఫ్ ఖాతా తెరిచేందుకు భారతీయులై ఉండాలి. ఒకే పేరుపై ఒకటికి మించి ఖాతాలు తెరవలేరు. కాబట్టి రెండు వేర్వేరు బ్యాంకుల్లో రెండు ఖాతాలు తెరిచే వీలులేదు. అలాగే జాయింట్ ఖాతా ద్వారా పి పి ఎఫ్ లో పెట్టుబడిని అనుమతించరు. నామినీ కోసం ఫామ్-ఇ నింపాల్సి ఉంటుంది. పి పి ఎఫ్ ని తెరిచేందుకు ఎలాంటి వయో పరిమితి లేదు. మైనర్ అయిన తమ పిల్లల పేర సింగిల్ పేరెంట్, లేదంటే పేరెంట్స్ కూడా పి పి ఎఫ్ ఖాతాను తెరుచుకునే వీలుంది. భారతీయ పౌరుడై ఉండి, ఆ తర్వాత ఎన్నారైగా మారితే మెచ్యూరిటీ అయ్యే వరకు ఖాతాను కొనసాగించవచ్చు. ఇప్పటికే పి పి ఎఫ్ ఖాతా తెరిచి ఉంటే మెచ్యూరిటీ తర్వాత డబ్బు తీసుకోవచ్చు. లేదంటే మరో ఐదేళ్ళ వరకు పొడిగించుకోవచ్చు.

**ఎంతవరకు పెట్టుబడి పెట్టవచ్చు?**

రూ. 100తో పి పి ఎఫ్ ఖాతా ప్రారంభించవచ్చు. అయితే, ఖాతా డీయాక్టివేట్ కాకుండా ఉండాలంటే ఆర్థిక సంవత్సరంలో కనీసం రూ.500 డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. గరిష్టంగా రూ.1,50,000 డిపాజిట్ చేసుకోవచ్చు. దీనికి పన్ను రాయితీ ప్రయోజనం కూడా లభిస్తుంది. అయితే, పెట్టుబడి ఒక ఆర్థిక సంవత్సరంలో రూ. 1.5 లక్షల పరిమితి దాటితే వడ్డీ లభించదు.

తల్లిదండ్రులు తమ మైనర్ పిల్లల పేర పి పి ఎఫ్ పథకంలో పెట్టుబడి పెడితే కనుక మైనర్ పిల్లల, తల్లిదండ్రుల పెట్టుబడి ఒక ఆర్థిక సంవత్సరంలో రూ. 1.5 లక్షల పరిమితిని మించడానికి వీల్లేదు.

**ఏ డాక్యుమెంట్లు అవసరం?**

పి పి ఎఫ్ ఖాతా ప్రారంభించాలంటే పాన్‌కార్డ్ కాపీ, ఆధార్, ఓటర్ ఐడీ, తాజా ఫొటోగ్రాఫ్, పూరించిన దరఖాస్తుతో స్వీయ ధ్రువీకరణ పత్రాలు అవసరం. మైనర్ల తంపున తెరుస్తున్నట్టు అయితే బర్త్ సర్టిఫికెట్, ఫొటో సహా తల్లిదండ్రుల కేవైసీ వివరాలు అవసరమవుతాయి. ఉ

**పసంహరణ నిబంధనలు**

పి పి ఎఫ్ మొత్తం ఉపసంహరణ విషయంలో ప్రభుత్వం కఠిన నిబంధనలు విధించింది. వీటి గురించి తెలుసుకోవడం చాలా అవసరం. ఖాతాదారుల పరిస్థితులను బట్టి కొన్ని నిబంధనల్లో మార్పులు ఉండొచ్చు. పూర్తి మెచ్యూరిటీలో 15 ఏళ్ళ తర్వాత వడ్డీతో సహా మొత్తం చేతికి వస్తుంది. గడువుకు ముందే (అంటే ఉదాహరణకు ఐదేళ్ల తర్వాత) విద్య, మెడికల్ ట్రీట్‌మెంట్ వంటి అవసరాలకు తీసు కోవాలనుకుంటే 50 శాతం మాత్రమే తీసుకునే వీలుంటుంది. ఆరేళ్ళ తర్వాత పాక్షికంగా ఉపసంహరించుకోవచ్చు.

**గుర్తుంచుకోవాల్సిన అంశాలు**

పి పి ఎఫ్ అనేది ఎలాంటి సందేహం లేకుండా ఒక మంచి పెట్టుబడి. భద్రత, పన్ను ప్రయోజనాలు, నిలకడైన రిటర్న్ ఉంటాయి. పి పి ఎఫ్ ఖాతా ప్రారంభించాలని అనుకుంటే దీర్ఘకాలిక ప్రణాళిక చేసుకోవాలి. దీనివల్ల తప్పకుండా రిటర్న్ వస్తాయి. అయితే, ప్రభుత్వ నిర్ణయాల ప్రకారం వడ్డీ మారే అవకాశం ఉంది.

ప్రస్తుతం పి పి ఎఫ్ పెట్టుబడిపై 7.1 శాతం వడ్డీ లభిస్తోంది. ప్రతి నెల 5వ తేదీ నుంచి చివరి రోజు వరకు ఖాతాలో ఉండే అత్యల్ప మొత్తంపై వడ్డీని లెక్కిస్తారు. కాబట్టి పి పి ఎఫ్ పెట్టుబడిని ప్రతి నెల 5వ తేదీలోపు డిపాజిట్ చేయడం మంచిది. పి పి ఎఫ్ అనేది దీర్ఘకాలికంగా సురక్షితమైన పెట్టుబడి. ఆకర్షణీయమైన పన్ను ప్రయోజనాలు లభిస్తాయి. ఉద్యోగులకు లభించే ఇ పి ఎఫ్ లాంటి రిటర్న్ లభిస్తాయి. ■

నీవు భయం అనుకునే పని ఏదో ఒకటి ప్రతిరోజూ చేస్తుండు, చివరకు నిన్ను మించిన ధైర్యవంతుడు వుండడు

# సేంద్రియ వ్యవసాయంతో లాభాలు పండిస్తున్నారు !

**చే**తికందిన పంటను అమ్ముకోలేక, పారేయాల్సిన నిస్సహాయస్థితి నుంచి...తోటి రైతులకు ఆదర్శంగా నిలిచే స్థాయికి చేరడం వరకూ...ఆరేళ్ళలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నారు మంగళపల్లి నీలిమ...మహబూబాబాద్ జిల్లాకు చెందిన ఈ మహిళా రైతు...ఇప్పుడు సేంద్రియ పద్ధతిలో సాగు చేస్తూ, సొంత మార్కెటింగ్‌తో పురోగమిస్తున్నారు.

"వ్యవసాయం చేయడమా? వేరే పని చూసుకోవడమా? ... ఆరేళ్ళ కిందట ఈ ప్రశ్న నాకూ, నా భర్త కృష్ణమూర్తికీ ఎదురయింది. 'ఏది ఏమైనా సాగు చేద్దాం... ఈసారి కొత్తగా చేద్దాం' అని నిర్ణయించుకున్నాం" అని గుర్తు చేసుకున్నారు మంగళపల్లి నీలిమ. ఆమెది మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మునిసిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ నగర్. వ్యవసాయమే జీవనాధారమైన ఈ దంపతులు తమ సొంత వ్యవసాయ భూమిలో... మొదట్లో కీరదోస, క్యాప్సికమ్, పూల మొక్కలు పంటలు వేశారు. దిగుబడి కూడా బాగా వచ్చింది.

కానీ పంటను అమ్మాలంటే... వేరే ప్రాంతానికి తీసుకు వెళ్ళాలి. రవాణా ఖర్చులు, ఇతర ఇబ్బందుల వల్ల... చేతికి అందిన పంటను పారబోయాల్సిన దుస్థితి ఎదురైంది. మళ్ళీ నష్టాల బారిన పడకుండా... సాగు కొనసాగించాలంటే ఏం చేయాలని ఆలోచించారు. అప్పుడు నీలిమ ఆలోచన పంట మార్పిడి మీదకు మళ్ళింది. సేంద్రియ పద్ధతుల్లో ఆకుకూరలు పండించాలనే ఆలోచనతో తమకున్న ఎకరం పది గుంటల పొలంలో పాలీహౌస్ ఏర్పాటు చేయాలనుకున్నారు. దాని కోసం దరఖాస్తులు చేసుకున్నారు. ఉద్యానవన శాఖ నుంచి పాలీహౌసకు అనుమతి వచ్చింది. అలాగే ప్రభుత్వం 90 శాతం సబ్సిడీతో రుణాన్ని మంజూరు చేసింది.

**అంతా సొంతంగానే...**

"పూర్తిగా సేంద్రియ ఎరువులతో, తక్కువ ఖర్చుతో సాగు చేయాలనుకున్నాం. వర్మికంపోస్టు, పెంట ఎరువు, గొర్రె పెంట ఎరువు, జీవామృతం, వేప కషాయం... ఇలా అవసరమైన ప్రతీదీ మేమే తయారు చేసుకుంటున్నాం. పంట పెరిగిన తర్వాత కషాయాలతో తయారు చేసిన ద్రావణాన్ని చేతి పంపుతో పిచికారీ చేస్తాం" అని చెప్పారు నీలిమ. ఇప్పుడు వాళ్ళ పాలీహౌసలో పాలకూర, తోటకూర, గంగవాయిలి కూర, చుక్కకూర, మెంతికూర, కొత్తిమీర, పుదీనా, ముల్లంగి తదితరాలు సాగు చేస్తున్నారు.. స్థానిక మార్కెట్‌లోనే వాటిని విక్రయిస్తున్నారు. అలాగే ఇతర రైతుల పరస్పర సహకారంతో మార్కెటింగ్ విధానాన్ని సృష్టించుకున్నారు. తమ వ్యవసాయ క్షేత్రం దగ్గర స్టాల్స్ ఏర్పాటు చేసి, అమ్మకాలు జరుపు తున్నారు. ఎప్పటికప్పుడు నూతన వ్యవసాయ పద్ధతులను అనుసరిస్తూ,



కొత్త రకం పంటలు వేస్తూ, మంచి ఆదాయం పొందుతున్నారు.

**ఎన్నో పురస్కారాలు...**

ఆర్గానిక్ సర్టిఫికేషన్‌తో వ్యవసాయం చేస్తూ, తక్కువ పెట్టుబడితో... ఎక్కువ దిగుబడులు సాధిస్తూ, అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న ఈ దంపతులను అనేక పురస్కారాలు సైతం వరించాయి. 2021లో రాష్ట్రస్థాయి 'పుడమిపుత్ర' అవార్డు, అదే ఏడాది ఉత్తమ రైతుల అవార్డుల పంపిణీలో 'భూమిరత్న' పురస్కారం వాటిలో కొన్ని. అలాగే, జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా 'ఇన్నోవేషన్ ఫార్మింగ్ ఫౌండేషన్ – రైతు సహాయ వేదిక' ద్వారా వీరు చేస్తున్న సేంద్రీయ వ్యవసాయానికి ప్రత్యేక గుర్తింపు లభించింది. 'ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ అండ్ మీడియేషన్ సంస్థ' నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఉత్తమ మహిళా రైతుల అవార్డులు పొందిన వారిలో నీలిమ ఒకరు. ■

**జీవితంలో ఏనాడూ తప్పు చేయలేదంటే ఏనాడూ ఏ కొత్తపనీ చేయలేదన్న మాట !**

# భేషైన ఆరోగ్యానికి నల్లబియ్యం భోజనం !

ప్రస్తుతం వ్యవసాయంలో పురుగు మందులు, రసాయన ఎరువుల వాడకం ఎక్కువైంది. మనం తినే ఆహారం అనారోగ్య సమస్యలకు కారణమవుతోంది. ఇప్పుడిప్పుడే రైతులు సేంద్రియ వ్యవసాయంతో పాటు ఔషధ గుణాలున్న దేశవాళీ ప్రాచీన వరి వంగడాలను పండిస్తున్నారు. పూర్వం ప్రధాన వరి పంట నల్లబియ్యం. ఆ రోజుల్లో ధనిక వర్గాలు మాత్రమే ఈ బియ్యాన్ని వాడేవారు. ఇప్పుడు ఒడిశా, పశ్చిమ బెంగాల్, ఝార్ఖండ్‌తో పాటు తెలుగు రాష్ట్రాల్లో రైతులు కూడా పండిస్తున్నారు.

విశిష్ట గుణాలున్న దేశవాళీ నల్ల బియ్యాన్ని కృష్ణా జిల్లా ఘంటసాలకు చెందిన అయినపూడి విజయకుమార్ అర ఎకరంలో ప్రకృతి వ్యవసాయ విధానంలో ప్రయోగాత్మకంగా పండిస్తున్నారు. రెండు దశాబ్దాలుగా వ్యవసాయం చేస్తూ జిల్లా స్థాయి ఉత్తమ రైతు అవార్డు కూడా అందుకున్నారు. దీని పంట కాలం 120 రోజులు. ఎకరాకు 20-25 బస్తాల దిగుబడి రావచ్చని అంచనా వేస్తున్నారు.

మరో రెండున్నర ఎకరాల్లో బీపీటీ 5204కు ప్రత్యామ్నాయంగా రూపొందించిన నూతన వరి వంగడం ఎంటీయూ-124 కూడా సాగు చేశారు. దీని పంట కాలం 135-140 రోజులు. ఇది దోమ పోటు, అగ్గి తెగులు సమర్థంగా తట్టుకుంటుంది. కింద పడిపోదు. అందుకే దీని సాగుకు మొగ్గు చూపుతున్నారు. దాదాపు 32 బస్తాలకు పైగా దిగుబడి వస్తుందని తెలిపారు. బియ్యాన్ని ఆయనే మిల్లు ఆడించి వివిధ నగరాల్లోని వినియోగదారులకు ఆన్లైన్లో విక్రయిస్తున్నారు.

**ఆరోగ్యానికి మేలు**

ఇందులో ప్రొటీన్లు అధికంగా ఉంటాయి. యాంతో సైనిన్ అధికంగా ఉన్నందున రోగనిరోధక శక్తి పెరిగి హానికర బ్యాక్టీరియా, వైరస్ శరీరంలోకి రాకుండా చేస్తుంది. బియ్యాన్ని వండే ముందు 3-4 గంటలు నానబెట్టాలి. కడగకూడదు. ఒక గ్లాసు బియ్యానికి 3 గ్లాసులు, మట్టి పాత్రలో అయితే 4 గ్లాసులు నీరు పోసి వండితే పోషక విలువలు, ఖనిజ, లవణాలు వృధా కావు. ఈ అన్నం తింటే బీపీ, షుగర్ నియంత్రణలో ఉండి క్యాన్సర్, గుండె సంబంధ వ్యాధులను నివారిస్తుంది. మొలలు, శుక్లాలు, పక్షవాతం, కంటి సమస్యలు రాకుండా నియంత్రిస్తుందని కృష్ణా జిల్లా ఘంటసాల కేవీకే ప్రధాన శాస్త్రవేత్త పి. శ్రీలత తెలిపారు. ■

## ఇవి తినండి... షుగర్ తగ్గించుకోండి !

మధుమేహులు ఉదయపు అల్పాహారంలో మార్పులు చేసుకుంటే మధుమేహం అదుపులో ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

- చక్కని అల్పాహారం తీసుకోవడంతో గ్లూకోజ్ శాతాన్ని చాలావరకు అదుపులో పెట్టుకోవచ్చు.
- ఉదయపు అల్పాహారంలో ఆకుకూరలు, కూరగాయలు, తాజా పండ్లు, ముడిధాన్యాలు, కొవ్వు
- చేపలు, ఎండు పప్పులు ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. ఏ పదార్థం తయారు చేసుకున్నా కూరగాయల ముక్కలు ఉండేలా చూసుకోవాలి. ఇడ్లీలో లేదా బీట్రూట్ తురుము వేసుకోవాలి.
- 'ఏదో ఒకరకం పప్పుతో కాకుండా రకరకాల పప్పులను కలిపి వండుకోవడానికి ప్రాధాన్యం ఇవ్వాలి.
- మినప గారెలకు బదులు రకరకాల పప్పులు కలిపి వడలుగా చేసుకోవాలి. క్యారెట్, పాలకూర వేస్తే మరీ బాగుంటుంది.
- చపాతీ, పుల్కా వంటివి చేసుకుంటే గోధుమ పిండితో కాకుండా మల్టీ గ్రెయిన్స్ గోధుమపిండి పూరీలకు బదులు చపాతీలు, దానిలో మెంతికూర వేసుకుని తింటే మంచిది.
- తెల్ల బ్రెడ్ కాకుండా బ్రౌన్ బ్రెడ్ను గుడ్డుతో కలిపి తీసుకోవాలి. ■

అబద్ధం వెనుక నక్కి తప్పించుకోవడం కంటె నిజంతో తలపడి దెబ్బతినడమైనా మంచిదే !






## లింగ నిష్పత్తి దారుణంగా పడిపోయి పెళ్లికాక, యువకుల నిరసన ప్రదర్శన!



**పె**ళ్లి కోసం తీవ్ర ప్రయత్నాలు చేసి, వేసారిపోయిన యువకులు వినూత్నంగా సోలాపూర్‌లో జరిగిందీ ఘటన. తగిన సంఖ్యలో అమ్మాయిలే దొరకడం ప్రసాదు'లందరూ గుర్రాలపై వచ్చి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అమ్మాయిల కోసం తిరిగి తిరిగి నిరసన చేపట్టారు. మహారాష్ట్రలోని వివాహం చేసుకుందామంటే రాష్ట్రంలో లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ 'పెళ్లి కాని నిరసన చేపట్టారు. క్రాంతి జ్యోతి పరిషత్ కార్యక్రమానికి యువకులు పెళ్లి కొడుకుల్లా అలంకరించుకుని పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం సోలాపూర్ కలెక్టరేట్ ఎదుట బైఠాయించారు. ఈ సందర్భంగా క్రాంతి జ్యోతి పరిషత్ చైర్మన్ రమేశ్ భాస్కర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పురుషులకు సరిపడా మహిళలు లేరని తెలిపారు. ఉన్నత చదువులు చదువుకుని మంచి స్థానాల్లో ఉన్నప్పటికీ తమకు పెళ్లిళ్లు కావడం లేదని యువకులు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో లింగనిర్ధారణ చట్టం కట్టుదిట్టంగా అమలు కాకపోవడంతో లింగనిష్పత్తి దారుణంగా పడిపోతోందని ఆరోపించారు. ■

## రెండోసారి డీఎన్ఏ పరీక్షలకు హైకోర్టు ససేమిరా

**భా**ర్యపై అనుమానంతో కుమార్తెకు రెండోసారి డీఎన్ఏ పరీక్షలు జరిపించాలని పిటీషన్ దాఖలు చేసిన భర్త తీరుపై హైకోర్టు ధర్మాసనం మండిపడింది. మరోసారి పరీక్షలకు ససేమిరా అంటూ పిటీషన్‌ను తిరస్కరించింది. భార్య పిల్లలను పర్యవేక్షించకుండా తప్పించుకునేందుకు చేస్తున్న ప్రయత్నంగా ఉందంటూ న్యాయమూర్తి ఎం.నాగప్రసన్న ధర్మాసనం మండిపడింది. బెంగళూరు నగరం కెంగేరి హెూబళిఆగర గ్రామానికి చెందిన పిటీషనర్‌కు 2010 మేనెలలో వివాహమయింది. 2011 సెప్టెంబరులో దంపతులకు కుమార్తె జన్మించింది. తర్వాత దంపతుల మధ్య విభేదాలు రావడంతో విడాకులు కోరుతూ కోర్టును ఆశ్రయిం చారు. విచారణలు సాగుతుండగానే భర్త పితృత్వ పరీక్షలు జరిపించాలని మధ్యంతర పిటీషన్ దాఖలు చేశారు. భార్య అంగీకారం మేరకు కోర్టు రక్త నమూనాలను సేకరించి బెంగళూరు ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు. ల్యాబ్ నుంచి వచ్చి నివేదికలో చిన్నారి తండ్రి పిటీషనర్ అంటూ తేలింది.

దీంతో మరోసారి పిటీషనర్ కోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా ఫోరెన్సిక్ ల్యాబ్ డైరెక్టర్ డీఎన్ఏ శాంపిల్స్ పరీక్షలు జరిపించాల్సి ఉందని కోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. పిటీషన్‌ను స్వీకరించిన ఫ్యామిలీ కోర్టు తిరస్కరించింది. దీంతో మరోసారి అర్జీదారుడు హైకోర్టును ఆశ్రయించిన మేరకు శుక్రవారం ధర్మాసనం విచారణల వేళ పలు అంశాలను ప్రస్తావించారు. పిటీషనర్ తీరును ధర్మాసనం తప్పుపట్టింది. ■

గతాన్ని తప్పుకోవడం అవివేకం, ఎందుకంటె మనమిప్పుడు గతంలో లేము

# ఆదరణ ప్రకృతి వ్యవసాయ క్షేత్రం సందర్శన

– సి.రాజశేఖర్‌రెడ్డి, అగ్రికల్చర్ ఆఫీసర్

శ్రీ సత్యసాయి జిల్లా నల్లమాడ మండలంలో వాతావరణ పరిస్థితుల్లో మార్పుల కారణంగా, ఋతువులు లేకపోవడం, వర్షాల ఆలస్యం, అనూహ్యమైన వర్షపాతం, ఉష్ణోగ్రతలు పెరగడం, సహజ వనరుల క్షీణత, శీతాకాలంలో ఉష్ణోగ్రతలు తీవ్రంగా పడిపోతున్నట్లు గమనించవచ్చు. ఈ కారణాల



వలన ఆహార గొలుసులు, మొక్కలు, జంతువుల ఆవాసాలపై తీవ్ర ప్రభావం ఏర్పడుతోంది. అదే విధంగా వాతావరణ పరిస్థితులు వ్యవసాయంపై ప్రభావం చూపి పంట దిగుబడి తగ్గి రైతులకు తక్కువ ఆదాయం రావడంతో పాటు పెట్టుబడులు పెరిగిపోతున్నాయి.

రసాయన ఎరువులకు, పురుగు మందులకు, వ్యవసాయ కూలీలకు, విత్తనానికి అయ్యే ఖర్చులు పెరిగి రాను రాను వ్యవసాయం కష్టతరంగా మారిపోయింది. వీటినన్నింటిని అధిగమించి పంటలు పండించాలంటే రైతులు ఎక్కువ ఖర్చులు అయ్యే వాటిని గమనించి వాటి స్థానంలో మార్పు తీసుకురావాలి.

ముఖ్యంగా రసాయన ఎరువులు, పురుగు మందులు తగ్గించి సేంద్రియ వ్యవసాయంలో పంటలు పండించాలి. అదే విధంగా ప్రతి రైతు ఒక దేశవాళి ఆవును పెంచుకుంటే సేంద్రియ వ్యవసాయం సులువు అవుతుంది. రైతులు వాతావరణ పరిస్థితులను బట్టి పంటలు పండించాలి. వీటన్నింటి అవగాహన కోసం నల్లమాడ, గుడిబండ మండలాల రైతులను ఆదరణ పాడి పంట ప్రకృతి వ్యవసాయ క్షేత్రానికి అవగాహన పర్యటనకు తీసుకెళ్ళడం జరిగింది.

గుడిబండ,నల్లమాడ రైతులు ఆదరణ ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించగా, ఈ వ్యవసాయ క్షేత్రంలో జరిగే కార్యక్రమాలు, పంటల గురించి ఆదరణ డైరెక్టర్ రామకృష్ణ గారు వారికి వివరించారు. అనంతరం రైతులు ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో జరిగే కార్యక్రమాలను గమనించారు.

1. వ్యవసాయ క్షేత్రంలో వేరుశనగ విత్తనం నుండి వేరుశనగ నూనెను తీయడం. ఈ నూనె తీయడానికి పశువులను ఉపయోగిస్తున్నారు.
2. దేశవాళి పశువుల పెంపకం, బర్రెల పెంపకం, కోళ్ళ పెంపకం పద్ధతులు గమనించారు.
3. ఆకుకూరలు , కూరగాయలు, ఎర్రగడ్డలు, కరివేపాకు, నల్ల బియ్యం, ఐదంతస్తుల పండ్ల మొక్కల సాగు పద్ధతులను తెలుసుకున్నారు.



4. పర్యావరణానికి హాని కలగకుండా ఇల్లు కట్టడానికి ఇటుకలను తయారుచేసే పద్ధతులను గమనించారు.
5. సోలార్ కోల్డ్ స్టోరేజ్
6. వివిధ రకాల విత్తనాల నుండి పశువుల దాణా తయారుచేయడం.

# ఎస్ హెచ్ జి ల కొలువు కూటంగా హైదరాబాదు !

(6 వ పేజీ తరువాయిశ ...)

గారు, రాజేష్ సింఘ్వి గారు ఈ సదస్సుకు మోడరేటర్లుగా వ్యవహరించారు. వివిధ రాష్ట్రాల ప్రతినిధులు ఈ ప్లీనరీలో పాల్గొన్నారు.

**ఆరు సమాంతర చర్చాగోష్ఠులు**

తొలి ప్లీనరీ సమావేశం ముగిసి, మధ్యాహ్న భోజనానంతరం ' మూడు దశాబ్దాల ఎస్ హెచ్ జి – బ్యాంకుల అనుసంధాన కార్యక్రమం... ఫలితాలు, ప్రభావాలు ... వచ్చే మూడు దశాబ్దాలకు స్థూల కార్యాచరణ ప్రణాళిక' అనే అంశంపై మూడు, 'వ్యాపారాలకు ప్రోత్సాహం...మార్కెట్ అనుసంధానం ... క్షే త్రస్థాయి ఉత్తమ విధానాలు' అనే అంశంపై మరో మూడు సమాంతర చర్చాగోష్ఠులను నిర్వహించారు. నాబార్డ్ మాజీ సి జి ఎం శ్రీ మోహనయ్య, బర్డ్ డైరెక్టర్ శ్రీ శంకర్ పాండే, సాధన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ జిజి మెమ్మెన్ , నాబార్డ్ తెలంగాణా జి ఎం శ్రీ ఇనిగో అరుల్ సెల్వం, అభివృద్ధిరంగ నిపుణురాలు శ్రీమతి గిరిజా శ్రీనివాసన్, ఎస్ వి ఇ పి పి డి శ్రీ రాజేష్ గుప్త ఈ సమాంతర చర్చాగోష్ఠులకు మోడరేటర్లుగా వ్యవహరించారు.

రెండవరోజున ఎంసిఆర్ హెచ్ ఆర్ డి ఐ లో ...

ఎంసిఆర్ హెచ్ ఆర్ డి ఐ లో జరిగిన రెండవరోజు సమ్మేళనం ఏపిమాస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ మధుమూర్తి స్వాగతోపన్యాసంతో ప్రారంభమైంది. అనంతరం 'ఎస్ హెచ్ జిలు, ఎస్ హెచ్ జి సమాఖ్యల స్వేచ్ఛ, స్వయంప్రతిపత్తి' అనే అంశంపైన, 'మహిళా స్వయంసహాయ ఉద్యమ ప్రాతిపదికపై వ్యవసాయ ఉత్పత్తిదారుల సంస్థల (ఎఫ్ పి ఓల) ఆవిర్భావం' అనే అంశంపైన ఉదయం రెండు ప్లీనరీ సదస్సులు జరిగాయి. ఇర్మా ప్రొఫెసర్ శ్రీ హెచ్ ఎస్ శైలేంద్ర, అభివృద్ధి రంగ నిపుణులు శ్రీ నరేంద్ర ఖండె , తెలంగాణా ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శ్రీ జయేష్ రంజన్, నాబార్డ్ మాజీ సి జి ఎం శ్రీ సత్యసాయి ఈ రెండు సమాంతర చర్చాగోష్ఠులకు మోడరేటర్లుగా వ్యవహరించారు.

**అవార్డుల దినోత్సవం**

రెండవరోజు ప్రధాన ఆకర్షణ దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఎస్ హెచ్ జి సమాఖ్యలకు అవార్డుల బహూకరణ. ఏపిమాస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ మధుమూర్తి స్వాగతోపన్యాసంతో రెండవ రోజు కార్యక్రమం మర్రిచెన్నారెడ్డి మానవవనరుల సంస్థలో ప్రారంభమైంది. అనంతరం ఎస్ హెచ్ జి లు, ఎస్ హెచ్ జి ఫెడరేషన్ల స్వేచ్ఛ, స్వయంప్రతిపత్తి అనే అంశంపై ప్లీనరీని నిర్వహించారు. ఇర్మా ప్రొఫెసర్ శ్రీ హెచ్ ఎస్ శైలేంద్ర, అభివృద్ధిరంగ నిపుణులు శ్రీ నరేంద్ర ఖండె మోడరేటర్లుగా వ్యవహరించారు. ఆ తరువాత భోజన విరామానికి ముందు 'మహిళా స్వయంసహాయ ఉద్యమ ప్రాతిపదికగా రైతు ఉత్పత్తిదారు సంస్థల (ఎఫ్ పి ఓలు) ఆవిర్భావం' అనే అంశంపై మరో ప్లీనరీని నిర్వహించారు.

భోజనవిరామానంతరం అందరూఎదురుచూస్తున్న అవార్డుల బహూకరణోత్సవ సమావేశం మొదలైంది. తెలంగాణా పంచాయతిరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి

---

7. వేరుశనగ కాయల నుండి వేరుశనగ విత్తనాలు తీసే యంత్రం
8. అరటి ఆకులతో , పోకచెట్టు ఆకులతో భోజనం ప్లేట్ల తయారీ యంత్రాన్ని చూశారు
9. నిమ్మ గడ్డి పెంపకం
10. నీటి నిల్వ కొరకు ఫారం పాండ్స్
11. వివిధరకాల ఆకులతో, ఆవుపేడతో, గంజితో కషాయలు చేయడాన్ని గమనించారు

వీటన్నింటిని గమనించిన రైతులు చాలా హర్షం వ్యక్తం చేసి ఆదరణ ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో చేసే కార్యక్రమాలలో తాము కూడా కనీసం కొన్ని రకాల కార్యక్రమాలయినా తమ వ్యవసాయ పొలాలలో చేయాలని చర్చించుకున్నారు. ■

కంటికి కన్ను అనే ప్రతీకార జ్వాల అందరినీ అంధులను చేస్తుంది; కేవలం గుడ్డి ప్రపంచం మిగులుతుంది

శ్రీ ఎర్రబెల్లి దయాకర రావు ముఖ్యఅతిథిగా పాల్గొనడం విశేషం.

ముందుగా ప్రసంగించిన ఏపిమాస్ ఛైర్మన్ శ్రీ కె. మాధవరావు ఎస్ హెచ్ జి ల ప్రగతిని కొనియాడుతూనే వాటికి ఎదురవుతున్న సవాళ్ళను సమావేశం దృష్టికి తెచ్చారు. ఎస్ హెచ్ జి లకు బ్యాంకులు 1.5 లక్షల కోట్ల రూపాయల రుణాలు యిచ్చాయని గొప్పగా చెప్పుకుంటున్నప్పటికి, అదాని, అంబాని వంటి కార్పొరేట్ సంస్థలకు యిచ్చే రుణాలతో పోల్చుకుంటే ఈ మొత్తం ఎంత స్వల్పమో అర్ధమవుతుందని ఆయన గణాంకాలతో వివరించారు. రిలయెన్స్ సంస్థ ఒక్క 2021 సంవత్సరంలోనే 80,000 కోట్ల రుణాలను పొందింతే, దానిని తలదన్నేలా అదానీలు 2.21 లక్షల కోట్ల రూపాయల రుణాలు పొందగలిగాయని ఆయన విమర్శించారు. ఇక ఎస్ హెచ్ జి ల సభ్యులను రాజకీయ అవసరాలకు పావులుగా వాడుకుంటుండడం, ప్రభుత్వాలు మారినప్పుడల్లా పదాధికారులను మార్చాలని ఒత్తిళ్ళు తెస్తుండడం బాధాకరమైన విషయమని ఆయన అన్నారు. తరువాత నాబార్డ్ , ఏపిమాస్ మాజీ ఛైర్మన్ శ్రీ పి. కోటయ్య, శ్రీ జిజి మెమ్మెన్, శ్రీ శంకర్ పాండే, తెలమగాణా ప్రభుత్వ పంచాయతిరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి శ్రీ సందీప్‌కుమార్ సుల్తానియా ప్రసంగించిన అనంతరం మంత్రి శ్రీ దయాకరరావు నాటి ప్రధాన ప్రసంగం చేసి , విజేత ఎస్ హెచ్ జి సమాఖ్యలకు పురస్కారాలను అందజేశారు.

స్వయంసహాయ సంఘాలు, సమాఖ్యలు అభివృద్ధిచెందిన తీరు గురించి, సభ్య మహిళలు సాధించిన ఆర్థిక, సామాజిక విజయాలు ఎంతైనా స్ఫూర్తిదాయకమని మంత్రి శ్రీ దయాకరరావు కొనియాడారు. ఎస్ హెచ్ జిల పురోగతిలో దేశం మొత్తంలోనే తెలంగాణా రాష్ట్రం అగ్రస్థానంలో వుండడం గర్వకారణమని ఆయన అన్నారు. తెలంగాణాలో 1.5 లక్షల మహిళలు వ్యాపార, పారిశ్రామిక సంస్థలను నిర్వహిస్తున్నారని, వీరిలో ఒక్కొక్కరు నెలకు 10-15 వేల రూపాయలు సంపాదిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఎస్ హెచ్ జి సభ్యురాలికి స్త్రీనిధి ద్వారా 3 లక్షల రూపాయల రుణం అందుతున్నదని ఆయన తెలిపారు. తెలంగాణాలోని అన్ని మండలాలలో మహిళా వేదికలను ఏర్పాటుచేయనున్నట్టు శ్రీ దయాకర రావు తెలిపారు. అనంతరం జాతీయ స్థాయిలో, ప్రాంతీయ స్థాయిలలో ఉత్తమ స్వయంసహాయ సమాఖ్యలుగా ఎంపికైన విజేతలకు శ్రీ దయాకర రావు, ఇతర ప్రముఖులు శాలువాలను, జ్ఞాపికలను అందజేసి సన్మానించడంతో ఈ రెండురోజుల మహాసమ్మేళనం సంరంభంగా ముగిసింది. ■

## శక్తిమంతమైన మహిళ నిర్మలా సీతారామన్ !

ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్యదేశం భారత్‌కు ఆర్థికమంత్రిగా వ్యవహరిస్తూ, గత కొన్నేళ్లుగా బడ్జెట్‌లను ప్రవేశపెడుతూ తన సత్తా చాటుకుంటున్న నిర్మలా సీతారామన్‌కు విశిష్ట గౌరవం లభించింది. ప్రఖ్యాత ఫోర్బ్స్ పత్రిక ప్రపంచ టాప్-100 శక్తిమంతమైన మహిళల జాబితాలో నిర్మలా సీతారామన్‌కు మరోసారి చోటు కల్పించింది.



ఈ జాబితాలో నిర్మలకు 36వ స్థానం దక్కింది. 2019 నుంచి ఆమె ఫోర్బ్స్ జాబితాలో క్రమం తప్పకుండా ఉంటున్నారు. 2019లో 34వ స్థానం, 2020లో 41వ స్థానం, 2021లో 37వ స్థానంలో నిలిచారు.

2022 ఫోర్బ్స్ లిస్టులో నిర్మలతో పాటు హెచ్‌సీఎల్ టెక్ ఛైర్‌పర్సన్ రోష్నీ నాడార్ (53), సెబీ ఛైర్ పర్సన్ మధాబీ పూరీ బుచ్ (54), స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా ఛైర్ పర్సన్ సోమా మోండాల్ (67), బయోకాన్ ఎగ్జిక్యూటివ్ ఛైర్ పర్సన్ కిరణ్ మజుందార్ షా (72), నైకా వ్యవస్థాపకురాలు ఫల్గుణి నాయర్ (89) కూడా స్థానం దక్కించుకున్నారు.

ఫోర్బ్స్ టాప్-100 మోస్ట్ పవర్ ఫుల్ మహిళల జాబితాలో అగ్రస్థానం యూరోపియన్ యూనియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్లేయన్ కు లభించింది. అమెరికా ఉపాధ్యక్షురాలు, భారత సంతతి నేత కమలా హ్యారిస్ ఈ జాబితాలో 3వ స్థానంలో నిలిచారు. ■

**అవార్డులు గెలుచుకున్న ఎస్‌హెచ్‌జి సమాఖ్యలు – 2022**

| క్ర.స. | ర్యాంక్ | సమాఖ్య | ప్రోత్సాహక సంస్థ | బ్లాక్ | జిల్లా | రాష్ట్రం |
|---|---|---|---|---|---|---|
| | **జాతీయస్థాయి విజేతలు** | | | | | |
| 1. | మొదటి | కామారెడ్డి మండల మ్యూచువల్ ఎయిడెడ్ కో–ఆపరేటివ్ త్రిఫ్ట్–క్రెడిట్ సొసైటీస్ ఫెడరేషన్ లి. | సెర్ప్–తెలంగాణ | కామారెడ్డి | | తెలంగాణ |
| 2. | రెండవ | ది పద్మనాభం మండల మాక్ట్స్ కో–ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ | సెర్ప్–ఆంధ్రప్రదేశ్ | పద్మనాభం | | ఆంధ్రప్రదేశ్ |
| 3. | మూడవ | గంట్యాడ మండల ఇందిరాక్రాంతి పథకం పరస్పర సహాయక సమాఖ్య లిమిటెడ్ | సెర్ప్–ఆంధ్రప్రదేశ్ | గంట్యాడ | | ఆంధ్రప్రదేశ్ |
| | **దక్షిణ ప్రాంతం** | | | | | |
| 4. | మొదటి | వనతడి గ్రామపంచాయత్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ | కుడుంబశ్రీ | పరప్ప | | కేరళ |
| 5. | రెండవ | భారతమాత మండల మ్యూచువల్లీ ఎయిడెడ్ త్రిఫ్ట్ మరియు క్రెడిట్ కో–ఆపరేటివ్ విలేజ్ సొసైటీస్ ఫెడరేషన్ లిమిటెడ్ | సెర్ప్–తెలంగాణ | భీమదేవర పల్లి | | తెలంగాణ |
| | **పశ్చిమ ప్రాంతం** | | | | | |
| 6. | మొదటి | సంకల్ప్ గ్రామీణ్ మహిళా స్వయంసిద్ధ సంఘం | చైతన్య | జున్నర్ | | మహారాష్ట్ర |
| 7. | మొదటి | శివకన్య గ్రామీణ్ మహిళా స్వయంసిద్ధ సంఘం | చైతన్య | అంబేగాన్ | | మహారాష్ట్ర |
| 8. | రెండవ | స్వావలంబన లోక్‌సంచలిత్ సాధన్ కేంద్ర,ఆంగాన్ | మావిమ్ | అమగాన్ | | మహారాష్ట్ర |
| 9. | రెండవ | జాగృతి రాజీవిక మహిళా సర్వాంగేన్ వికాస్ సహకారి లిమిటెడ్, సత్యూన్ | రాజీవిక | తారా నగర్ | | రాజస్థాన్ |
| | **ఉత్తర ప్రాంతం** | | | | | |
| 10. | కన్సొలేషన్ | జాగృతి ప్రేరణ సంకుల్ సంఘ్, గాయ్‌పుర | యుపిఎస్ఆర్ఎల్ఎం | చాన్వే | | ఉత్తరప్రదేశ్ |
| 11. | కన్సొలేషన్ | మన్నత్ సి ఎల్ ఎఫ్ | జెకెఎస్ఆర్ఎల్ఎం | బద్వేరా | | జమ్ముకాశ్మీర్ |
| | **ఈశాన్య ప్రాంతం** | | | | | |
| 12. | మొదటి | ఎయి మండలన సంఘటన్ | అస్సాం ఎస్ఆర్ఎల్ఎం | దాంగ్‌టోల్ | | అస్సాం |
| 13. | కన్సొలేషన్ | ఎం/ఎస్ ధనశ్రీ క్లస్టర్ లెవల్ ఫెడరేషన్ కోఆపరేటివ్ సొసైటీ | అస్సాం ఎస్ఆర్ఎల్ఎం | లుంబా జాంగ్ | | అస్సాం |
| | **మధ్య ప్రాంతం** | | | | | |
| 14. | మొదటి | దుర్గ సముదాయిక్ సమితి, కనియాధన | ఎంపిఎస్ఆర్ఎల్ఎం | ఖనియాధన | | మధ్యప్రదేశ్ |
| 15. | రెండవ | ఉదయనగర్ ప్రగతి సమితి | ఎస్‌పిఎస్ | బగ్లీ | | మధ్యప్రదేశ్ |
| | **తూర్పు ప్రాంతం** | | | | | |
| 16. | మొదటి | సరోజిని జీవిక మహిళా స్వావలంబమ్ బిసహకారి సంకుల్ సంఘ్ లిమిటెడ్ | బిఆర్ఎల్‌పిఎస్ | పత్తర్‌ఘట్ | | బీహార్ |
| 17. | రెండవ | సావిత్రిబాయ్ పూలే జీవికా మహిళా స్వావలంభి సహకారి సంకుల్ సంఘ్ లిమిటెడ్ | బిఆర్ఎల్‌పిఎస్ | సార్‌బజార్ | | బీహార్ |

# జాతీయ పురస్కార మహోత్సవం ... మరికొన్ని దృశ్యాలు






















జర్మనీ , ఉగాండా పర్యటనలలో ఏపిమాస్ ప్రతినిధులు

MAHILA SADHIKARATHA
Publication Date: 01-1-2023 ; Posting Date: 05 & 06-1-2023

RNI Regd No: TELTEL / 2003 /16365
Postal Regd No: HD/1064/2021-23

## జాతీయ పురస్కార మహోత్సవంలో ప్రముఖులకు సన్మానాలు, సత్కారాలు, స్వాగతాలు



To ADDRESS



బట్వాడా కాకపోతే దయచేసి
ఈ చిరునామాకు తిప్పిపంపండి

ఎడిటర్, ఏపిమాస్ కార్యాలయం, ప్లాట్ నెం.11-12, హుడా కాలని, తానీషా నగర్, డ్రీమ్ వ్యాలీ దగ్గర, మణికొండ, రంగారెడ్డి జిల్లా, హైదరాబాదు-500089